రిజిష్టరు నెం. యం. 3289 　　విడిప్రతికఅణా 　　రిజిష్టరు యక్. నెం. 45

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ 102793 ఫిబ్రవరి ౧౮ వ తేది ౧౯౩౭ గురువారము 　　అర్ధసం॥ చందా ౩

సంపుటము ౧౧ } తూపుబజారు, హైద్రాబాదు - దక్కన్. { సంచిక ౨౭

శా॥ శ॥ ౧౮౫౮ = శ్రీధాతసం॥ మాఘ శు॥ ౮ గురువారము = ౧౮ వ ఫర్వర్దీ ౧౩౪౬ ఫ

ప్రాచీన హిందూదేశ చారిత్రము ప్రధానముగ హిందూమత సంస్కృతిచరిత్రమే కాని రాజకీయము నకుసంబంధించిన చరిత్రము కాదు ప్రాచీనకాలమున మనదేశమున పుట్టిన ఉద్యమములన్నియు ఏకవిషయకమైనవే కాని రాజకీయములయినవి కావు ఒకవేళ రాజకీయములయిన ఉద్యమములుకూడ ఉన్నను యెవిలఅవి మతధర్మమును పోషించిసంరక్షించుకొరకును ఉద్ధరించుకొరకును పుట్టినవే కాని తక్కినవి లుకావు కుంఫిణీపరిపాలనము వచ్చిన నాటినుండియే మనచరిత్ర రాజకీయముగ మారుచున్నది ఉద్యమములు రాజకీయమయినట్టియు, ఆర్థికములయినట్టియు, ప్రధానాశయములతో నడపబడుచున్నవి ఈప్రధానసూత్రమును మనము గమనించినచో కాని ప్రాచీనహిందూదేశచరిత్రపరమార్థము మనకు బోధపడదు ప్రాచీన హిందూదేశచారిత్రమే యర్థముకాదు

వేదకాలము నాటినుండి హిందువునకు తన మతమన్నను,తనసంస్కృతియన్నను తన ప్రాణముకంటె అధికమైనది మనసంస్కృతికిని, మనసభ్యతకునుమూలము వేదము హిందుసభ్యతాసౌధరాజము వేదవిజ్ఞానము పునాదిమీదనే నిలచినది వేదములనుండియే మనమతములు, మన శాస్త్రములు, మనపురాణములు, మనయితిహాసములు ఇంతేందుకు మనవిజ్ఞానము, మనధర్మము ఆవిష్కారమునొందినవి హిందూజీవితమున వేదసంస్కృతిజన్యముకానిదొక్కటియు లేదు హిందువుజీవితము తెల్లవారి లేచినది మొదలు తిరిగియతడు కనులుమూసి నిద్రించువరకు వేద

విజయనగర సామ్రాజ్యము —— నిర్మాణము

రచయిత —

శ్రీ మల్లంపల్లి సోమశేఖర శర్మగారు

ఈఫర్వరి ౬, మరియు ౭ వ తేదీలకు సరియగు ఆది, సోమవారము రోజులలో హైదరాబాదు నగరమందు సుల్తానుబజారులోనుండు శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషా నిలయమువారు శ్రీకృష్ణదేవరాయ వర్థంతిని జరిపిరి ఆసందర్భమున సుప్రసిద్ధ చారిత్రిక పరిశోధకులును, ఆంధ్రవిజ్ఞానసర్వస్వసంపాదకులునునగు శ్రీమల్లంపల్లి సోమశేఖరశర్మగారు మొదటిరోజు "విజయనగర సామ్రాజ్యము——నిర్మాణము" అను, విషయమును గూర్చియు, రెండవ రోజు "శ్రీకృష్ణ దేవరాయలు" అను విషయమును గూర్చియు తాము రచించిన మనోహరములైన వ్యాసములను చదివి సభాసదుల నానందపరవశుల గావించిరి. అందు ఈ క్రిందిది మొదటి ఉపన్యాసము

మయమున, అతని సుఖసమయమున ఆతనియాపంగమును ఇనుమడింపజేసి అతనిజీవితమునకు ఒకపవిత్రమైన అనిర్వాచ్యమయిన ఒకయపూర్వశోభ తెచ్చినదిమతము ఈకారణమునహిందువైనప్రతివాడును తల్లిని,బిడ్డవలె నమతమును,

వేదకాలము నాటనుండి ఈమత సంస్కృతిని బ్రాహ్మణులు నాయుపోసి, నీరుపోసి పెంచగా ఘనానేతలయిన జనపదులు ఈసస్యమున హోరాత్రములు ఎవరక కాపాడుకొను పెట్టి తమయుధికారమున కడుగానంతమేం (విగ ష్ట)

విలంఘడినదగు టచేతనే ఈయా యుపప్తువు మక్కుటఖెంబుకొని కంటకాలు నిడికొని పదిలముగ పదిలముగ కాపాడుచు వచ్చినందులకు ఫలముగ నిమిత్తిల్ సాంఘికలు బ్రాహ్మణునికి ఆగ్రస్థానము నొసంగి యున్నని ప్రశంసించిరి. బ్రాహ్మణ నివేదాధ్యాయి నాడుల, బ్రాహ్మణునివేదకర్మలు,అన్నియు హిందూసంఘ క్షేమమునిమిత్తము సౌభాగ్యమునిమిత్తము అభ్యుదయము నిమిత్తము నయినవని ఈరీతిని ప్రాచీనభారతదేశమున బ్రాహ్మణునకు హిందూసంఘమున నొక యాదర్శమును హిందూసంస్కృతికొకచిహ్నము నయినాడు మనదియుమ్మడిగ వ్యవసాయకదేశముగుటవల్ల హిందూ సంఘము పౌరజీవనపంటయు కృషిపాశుపాల్యములమీదనే యాధారపడియుండుటవల్ల ఇదిసాక్షాత్తుగ గుర్తించిన ప్రాచీనహిందువులు గోవును, గోసంతతిని అమితగౌరవాభిమానములతో ఆదరించుచువచ్చిరి బ్రాహ్మణుడు హిందూసంఘము ఆధ్యాత్మిక భాగ్యప్రప్తికి ప్రతిరూపముకాగా గోవు హిందూ సంఘ ఆర్థికభాగ్యప్రాప్తికి ప్రతిరూపమై యాధారమైనది ... గి ద్వేపపూరితమైన పట్టి మాంసపు యుద్ధయిని కాదు బ్రాహ్మణుడు హిందూ సంఘమున కారాధ్యుడయినవాడు అతనిలో హిందూ సంఘము మహోన్నతమైనయాదర్శమును ప్రతిష్ఠించుకొన్నది విభూపుగకొన్న వారి యాదర్శ మతము బ్రాహ్మణుడన్నది వాడకబడి సంఘకళ్యాణము నకు... కమైన లేబడి గోవన్నది ... ఆర్థికభాగ్యముల నివాసస్థానమైనదొక్క ప్రతిరూపము, గబ్రాహ్మ

విఠలదేవాలయములో తిరుగుచున్న చక్రములుగల రాతిరథము. ఈరథమునకే ఆదేవాలయము ప్రసిద్ధికెక్కినది

తిరుపతిలో కృష్ణదేవరాయలయొక్కయు, వారిదేవులయొక్కయు రాగి పోత విగ్రహములు

విజ్ఞానానుబంధముగల మతకర్మలతోనే నిండియున్నది. పుట్టినదిమొదలు గిట్టువరకు ఈ వేదభూమిని హిందువుజీవితమును నడుపు కీలకము మతము. మతము నవిడిచి హిందువు లేడు హిందువునవిడిచి మతములేదు. ఆవిభాగసంబంధమే తప్పించుకొనజాలినను మతముతనిని ఎడబాయదికాదు ఆతనికష్టసమయమున, ఆతని దుఃఖసమయమున అతనికికరదలు గరపి యూరటను మిత్రమయినది మతము. అతని సంతోషసమయమున

తనసంస్కృతిని అంటిపెట్టుకొనుచువచ్చినాడు మతమతనివాడి మనమతనిమిత్రము, మత మతనిగురువు, మతమతనిజీవితాధి నేత, మతమతని యుపాస్యదైవము, మతము వినా మరి ప్రపంచమేలేదు హిందువైనవానికి భౌతికములయిన భోగములు, వినశ్వరములయిన భాగ్యములు,అన్నియు మతమునకు తరువాతనే అట్టిది భారతవర్షమునందలి ప్రాచీనహిందూజాతి జీవితరహస్యము.

రు పెట్టువారు వర్ణములను, గ్రామములనుకూడ ఈ మత సంస్కృతి పరిరక్షణమునకేర్పడినవే హిందూసంఘమునుస్థితియు, హిందూసంఘముయొక్కఆయువును ఈధర్మముమీద, ఈసంస్కృతిమీ

ణాలకు శుభములుగనలేవనియుడు మంత్రులయుకొనించిగలము ... పవిత్రమైన అతని ... ముని అవలగు ... నబ సకల భూత

టికిహితము లై, తమకంభక్షేమాభ్యుదయము లకు కారణమైన అట్టి బ్రాహ్మణునికి దేవవర్గము లవారు గోదానభూదాన హిరణ్యదానాదికము లనొసంగి సత్కరించిపూజించువారు గో బ్రాహ్మణులకు విపత్తుకలిగినదన్న ప్రాణాధికమైనతమసంస్కృతికే కాదు, సకలమంగళజగత్తునకే విపత్తుకలిగినదని ప్రాపంచికభావన అట్టిదికలిగినవెనువెంటనే మహీపతి ఖడ్గము, మహామంత్రి సమాలోచనము, గురుదేవుని యుపదేశము, సైన్యాధిపతి అనూనబలము, వైశ్యుని భాగ్యవైభవము, శూద్రుని అప్రతిహతసేవాను రక్తశక్తులు అన్నియు చేయిచేయికలిపి తత్పరిరక్షణార్థము, తద్వంశవినాశనార్థము ముందంజవైచి మొన త్రిప్పి మోహరించుచుండెడివి పుడమి పడుచుకు బానిసకముకట్టి మన యీవేదభూమికి భర్తలైన హిందూ పృథివీపతు లెల్లరు అవినశ్వరమయిన, శాశ్వతమయిన, అనాదియైన, ఆబ్రహ్మకల్పాంతస్థాయియైన హిందూధర్మమునకు, హిందూసంస్కృతికి అండయై నిలిచి తమబాహువులబలిమిని తమ కడుపులకలిమిని పరరక్షించి విష్వంశ్యాసంభూతులైరి ఈపూర్వోత్తరగాథలు ఇదివరలో నుడివినట్లు మనప్రాచీనచారిత్రమంతయు దేశీయ, విదేశీయ, జాతీయ, విజాతీయ, వైదిక, అవైదికవిజ్ఞానసంస్కృతిసంఘట్టనములచరిత్రమే, ఆవిజ్ఞానసంస్కృతి మహాసముద్రపుపాటుపోటుల, ఉచ్చపతనముల చరిత్రమే


రాజ్యములెన్నో యుదయించినవి రాజ్యములెన్నో యస్తమించినవి పుట్టినారు గిట్టినారు రాజులెందరో ఈభారతభూమి నెన్నెన్నిసంక్షోభములు సంభవించిన ను ఎన్నెన్ని ప్రచండ, జంఝామారుతములు భయంకరముగ లేచినను వీనితో తనకేమియు సంబంధము లేనట్లు తాను కాదన్నట్లు హిందూసంస్కృతి హిందూధర్మ స్రవంతి ముద్దుముద్దుగ తప్పటడుగులు వేసి ముచ్చెముటగ లుపు చిన్నెలవలె ఒకచోట లిచిపోక ఘల్లుఘల్లుమని తనదారిని తాన చూచుకొనుచు ప్రవహించు చిన్నసెలయేటివలె కాలానుగుణ్యముగను, దేశానుగుణ్యముగను తనపురోగమన వేగమును సరిదిద్దుకొనుచు మహాపథికమూర్తివలె ఈయనంతకాలపథమున ప్రయాణముసాగించుచునే యున్నది శక్తిభావబంధురమై హిందూసంఘము విచ్ఛిత్తులు లేని వారాయిచ్చుచు దానికంగరక్షయై వెన్నంటిపోవుచునే యున్నది హిందూధర్మమున కొను కొనినిలిచినరాజ్యము లే ప్రజల స్మృతిపథమున నిలయమును నిర్మించుకొని నిలిచిపోయినవి హిందూసంస్కృతి కండయై నిలిచి ఎన్నెన్నియుగాంతరములుసంభవించినను దానినిపరిరక్షించిన రాజులే యశస్స్వంతులై జాతికారాధ్యులైనారు ఈసంస్కృతుల పరిరక్షణమునకు కాదుకొను రాజే లేకపోయెనా, ఈధర్మమునకు విపత్తుకలిగినప్పుడాదుకొని పరిరక్షించి యుద్ధరించు రాజ్యమే లేకపోయెనా! కానెలుగట్టి, నడుములువిగించి ముందడుగిడినవారుప్రజలే సర్వభారమును తమయొక్కలధరించి దానిని తరింపజేయుచు వచ్చినవారుప్రజలే స్వధర్మమన్న స్వమతమన్న, స్వసంస్కృతియన్న ప్రాచీనభారతీయులకింతటిప్రేమ, అభిమానము, భక్తి

ఉత్కృష్టమైన హిందూధర్మపరిరక్షణ నిమిత్తము ప్రజలే ప్రాణాధికమైన తమసంస్కృతిని పోషించుకొనుటకు ముందున కడుగిడిన ఘట్టములు మన ప్రాచీనచారిత్ర్యమున ఎన్నియో లేవు లేవన్నచో ఆదిసత్యదూరము కొన్ని తమరాజ్యమును రక్షించుకొనుకొరకు తమ యద్ధప్రాణములను ధారవోసిన రాజులెందరు తమ పత్తో నూతనరాజ్యస్థాపనమునకై కదుపు తీసి, ఒలిపించిన రాజులునున్నారెందరో సాధారణముగ మనహిందూగాక చారిత్రమున జరిగిన యుద్ధములన్నియు రాజులు రాజ్యసంపదనముకొరకో, రాజ్యరక్షణముకొరకో తమ తౌతు రాజుపుల నుపయోగించుకొని చేసినవే కాని ప్రజలు తమ యనన్యసర్వస్వమయిన తమ మతసంస్కృతిని కాపాడుకొనునిమిత్తము రాజసాహాయ్యమేమాత్రమును లేనిదే తమకు దామైవిజృంభించినఘట్టములుఅరుదే విజృంభించి విజయలక్ష్మిని గైకొన్న ఘట్టములను అరుదే. అట్టి అపూర్వమయిన, అతిలోకమయినఘట్టము ఒక్క మన దక్షిణహిందూదేశచారిత్రమునందే, అందునను మనయాంధ్రచరిత్రాధ్యాయమునందే కన్పట్టుట మనభాగ్యముకదా! అట్టివిఖ్యాతి మనయాంధ్రులకొక్కరికే దక్కుట మరియు మనమహాభాగ్యము! అట్టిపరిస్థితి పదునాలుగవశతాబ్దియందు సంభవించినది కొండవీడు, విజయనగరముల ఆట్టియుపూర్వపరిస్థితులకు, ఫలముగ నేర్పడినరాజ్యములు కాకతీయసామ్రాజ్య పతనముతో ఒకశకమంతరించి ఒకనూతనశకమారంభమైనది ఒకనూతనయుగమునకు భానూదయమైనది

పదుమూడవశతాబ్ది కడపటి దశకము మండి, దక్షిణాపథముఅంతయు అట్టుడికినట్లుడికిపోయినది బలిష్ఠమైన, ఘటిష్ఠములయిన రెండుసంస్కృతిసముద్రములు రాపాడిన కాలమది- రెండు మతసింధువులు పరస్పరము డీకొన్నకాలమది- ఇస్లామమతతేజము ఉత్తరహిందూస్థానమునందేను లోగొని తనచంద్రధ్వజమును సుస్థిరముగ నచట ప్రతిష్ఠించి దక్షిణాపథముపై తనదృష్టిమరల్చినది- తొలిచూపు వేడికోపునకే దేవగిరి యాదవరాజ్యము రెక్కలువిదిర్చి యెదిర్చి నిలువలేక చంద్రధ్వజమునకు మోకరించినది ఓరుగంటిమీదికటుతిర్గాలిచు పు ప్రీమ కాకతి ప్రతాపరుద్రనృపతి పరిపాలనమున ఓరుగల్లు దుర్నిరీక్ష్యముగ వెలిగిపోవుచుండిన కాలమది- సామాన్యమావరుచా ప్రతాపరుద్రనరాధిపతేత? దక్షిణానున్న జంబుకేశ్వరము దాక తెనుగుజోదులును నడపించుకొనిపోయి అక్కడి మహాదేవునికి విజయమంగళనీరాజనము లిచ్చి మ్రొక్కులు చెల్లించినాడు- ఎరుగదే నాటి తెలుగుబిడ్డలను? గోదావరి గంగనుండి ఒయుందేరిన తెలుగుతేజ చాకలింపులకు కావేరితీరము కడపటి హద్దయినది- నవలక్ష ధనుర్ధరుల సింగాణు లీవిశాల విహారభూమికి పెట్టనికోటగోడల కాపయినవి- అతని ప్రతాపమునకు పాండ్యబలము పంచబంగాళమైనది- వాంఛ సురిగిపోయినారు- స్వాతంత్ర్యపు బావుటాలెత్తిన కావలిమన్నీలు వీరిగివారినా ప్రతాపరుద్రుడంతటివానిని సతరించినాడు- తెనుగు సామ్రాజ్యమున నైవమును పోషించినాడు- తెలుగుజాతి వర్ధిల్లిన నైవమూలినిపోసిన జీవశక్తియది కాకతీయసామ్రాజ్యమునకు ఆంధ్రభూమికొక క్రొత్త తేజమును క్రొత్తశక్తి నిచ్చినది నాటి సైన్యము- ఆంధ్రుల గుండెలు తీసి బంట్లుగ పెరుగనివిరమార్తులుగదిద్దినది నాటి శైవము- అమహాశక్తిప్రభావము చేత అతి లుగుబిడ్డడువీరమూర్తి కాగా, తెలుగుమన్న తేడు ప్రతాపరుద్రుడు వీరరుద్రుడై ఖ్యాతికెక్కినాడు- ఇటుదక్షిణాదిని తనముద్రగప్పించిన అఖండమైనశివశక్తి ఆటుఉత్తరహిందూస్థానమును తనపాదాక్రాంతము కావించుకొన్న అప్రతిహతమైన ఇస్లాముశక్తి రాపాడి రాపాడి- రెండుసముద్రములు ఘూర్ణిల్లినవి- ఇకప్రళయము, విలయము, కొకమరేమి?

వీరాధివీరుడు ప్రతాపరుద్రుడంతసుకరముగవశమయ్యెడువాడునుకాదు- ఇస్లాము సైన్యములు తమపూనిక నిడినాడి అంత చేపమాలి సుకరముగ మరలునవియుకావు ఈకారణమునసే దక్షిణాపథమునందలి యీతెలంగాణమున ప్రాచీనాంధ్రవీర రక్తముకొంగిపొంగులు వారిడి మెరసిన ఓరుగంటికోటముందు ఈసంఘర్షణముతీవ్రమయి తీవ్రతరమయి, తీవ్రతమమయి- ఏండ్లును పూండ్లును సాగినది- ఇవసవెలకొలదిసంవత్సరములనుండి తెగ తుంచి ఎవోకుండ వచ్చుచుండినసంస్కృతంతువును వదరుటగ కాపాడి నిలబెట్టవలసినబాధ్యత తెలుగుబిడ్డలపై బడినది- బాధ్యతను గుర్తింపకపోలేదు కడువహాయకరమని తొలగదోయను లేదు- భక్తితో భరింపరానిభారమైనను సంతోషపూర్వకముగ తలకెత్తుకొన్నారు- అదిగుర్తించినారు గనుకనే తమయర్థప్రాణము లను ధారవోసినారు తృణప్రాయముగ మన ధర్మము, మన సంస్కృతి, మనకళలు-ఇంకేయేల మనజీవితసర్వస్వమే నశించినచో ఇకమిగిలినదేమటి మనకు! బ్రతికివాచచ్చినా ఆ ధర్మపరిరక్షణముకొరకే అదిలేనివాడు ప్రపంచమే సర్వశూన్యమని వడుములుబిగించి శంఖములప్పూరించి విజృంభించినారు.అనాటి యాంధ్రవీరులు నిలబడుదురు ఎలిమిబలికింపుడు ఇప్పటికి ఆయోరుగంటికోట గోడలకడ కాకతిప్రాభవము కీర్తఘర్జిలుచుపోవు అహోడయిన పెమకోట గోడలకపాంచియుండి-ఇప్పటికిమోరువినగలరు- ఈతెలుగు రాల్పసగుండెరాయిచేయుకోని అచ్చటికిలా సత్కారము వినిపించు నాటిమేటి పోరాటపు పటదటులు-

మహమ్మదీయ చారిత్రములననుసరించి ఇస్లాము మతసైన్యములు నాలుగుతడవ లోరుగంటిని ముట్టడించి ప్రతాపరుద్రచక్రవర్తితో యుద్ధము చేసిననియు కాకతీయాంధ్రులుపరాజితులై ఢిల్లీసింహాసనమునకు కప్పముకట్టుచువచ్చిరనియు మనము చదువుచున్నాము హిందువుల వ్రాతలు కానిహిందువులు వేయించినశాసనములు కాని ఈవిషయమునందలి యాదార్థ్యమును గట్టిచిరిగొనుటకు తోడ్పడలేకపోయినను కానిఇట్టిశాసనములు లభించినది ఒకశాసనమున ఈవిషయమునుగురించిన ప్రస్తావము కొంతకలదు దానిననుసరించిచూడగా మహమ్మదీయులు ఓరుగంటిపై ఎనుతడవలు దండెత్తివచ్చిరనియు అన్నితడవలు అప్రతిహతముగపోరాడి, కాకతి ప్రతాపరుద్రదేవచక్రవర్తి విజయలక్ష్మిని పరిగ్రహించెననియు తుదకేడవపర్యాయము పరిఒత్తుడై రాజ్యమును గోల్పోయెననియు నంగుకలదు అరవతడవ కూడ కాకతీయాంధ్రులకు విజయముకలిగినందులకు అపరిమితానందమునొంది సైన్యాదులకు భటవర్గమునకు సంతోషసూచకముగ కోటయందలి ధాన్యాగారమును కొల్లవిడిచెను వరిసోతనవచ్చిరగోసారివి ఆవరికాలముననే ధాన్యరక్షితమరల కోటలో ప్రవేశింపగలదను ధైర్యము ప్రతాపరుద్రునకట్టు ప్రోత్సహించినది ఇంతలో అల్లాఉద్దీనుకాలముననే మరల చంద్రధ్వజము ఓరుగంటిముందు రెపరెపలాడినది తొట్రుపాటుతో ఆంధ్రసైన్యము దుర్గరక్షణమునకై యత్నమైనది కాని కోటనుబ్బడి దీర్ఘకాలము సాగుటచేతను, కోటలోని వస్తుసామగ్రులు నిండుకొనటచేతను ఆంధ్రవీరులు ఇక్క ముచతథా



విజయనగర సామ్రాజ్యముయొక్క కడపటిచక్రవర్తి రెండవవెంకటమహీపతి

టికిని నిలువలేకపోయిరి ఓరుగంటికోట హిందూహస్తములనుండి జారిపోయినది ప్రతాపరుద్రచక్రవర్తిని చెరబెట్టి ఢిల్లీనగరమునకు గొనిపోవుచుండ అతుతదవలు విజయలక్ష్మి కరగ్రహణముచేసిన యామహాభిమాని దుర్భరావమానముగ సహింపలేక త్రోవలో నర్మదానదీతీరమున ప్రాణత్యాగము కావించుకొనెను కాకతి ప్రతాపరుద్రుని యస్తమయముతో హిందూ



తల్లికోట యుద్ధమున మహాశౌర్యముతో గెలిచిన తిరుమలరాయుడు.

సంస్కృతికి తలదాచుకొనుటకు నిలువనీడలేకపోయినది హిందూధర్మమునకు విపద్దశ సంప్రాప్తమైనది ఓరుగంటిపతనముతో ఆంధ్రుల స్వాతంత్ర్య భాగ్యరేఖలును దీప్తిమాసిపోయినవి ఆంధ్రదేశము సంధకారములముకొన్నది. నాటనుండి హిందూధర్మము నుద్ధరించుకొరకు హిందూసంస్కృతికాశ్రయము కల్పించుకొరకు దక్షిణాపథమున ప్రప్రథమమునప్రయత్నము చేసిన విఖ్యాతి ఆంధ్రులది రాజులేనిరాజ్యము ధర్మోద్ధరణముకొఱకు చేసినది ప్రజాప్రయత్నము ప్రజలే నాయకునెన్నుకొన్నారు అతని గొడుగునీడనుజేరి తమబలములకు హెచ్చరిక తెలిపినారు ముసునూరి ప్రోలయనాయకుడు ఈ మహాప్రయత్నమునకు మామిడాకుతోరణము గట్టినవాడు అతనియన్నకొడుకు ముసునూరి కాపయనాయకుడు, విఘ్నేశ్వరపూజకావించి యభీష్టార్థమును సాధించి కృతికృత్యుడైనవాడు మరలఓరుగంటికోటకొత్తళములపై తెలుగుబావుటాయెగిరినది హిందూధర్మసంస్కృతులకాశ్రయమీ తెలుగునాటనే మరల యేర్పడినది

ఓరుగంటివిజయము ఇతరప్రాంతములయందలి యాంధ్రులకుత్సాహము పోసినది కాకతి ప్రతాపరుద్ర భండాగారాధిపతులైన హరిహరబుక్కరాయాదులు కాపయనాయకుని అడుగుజాడలననుసరించిరి కాపయనాయకుని రాజ్యమునకంటెను గొప్పరాజ్యమును నిర్మించి హిందూధర్మము నుద్ధరించి దానికిశాశ్వతముగ పట్టముగట్టవలెనని వారియాశయము కానైతే ఆశయము గొప్పదే ఉన్నతమయినదే, కానియది కార్యరూపమున బెట్టుటెలాగు? ధనమా లేదు, ధాన్యమాకవివు అంగబలము, అర్థబలము కూడ కరవైనవి ఏమిచేయగలరు? విరూపాక్ష పుణ్యక్షేత్రమున పరిభ్రమించుచుండగా తపస్సంపన్నుడు విద్యారణ్య భగవత్పాదుల దర్శనము లభించినది. నివేదించుకొన్నాడు, హరిహరరాయలు కొంచమైనగాని తనఆవేదనను ఉదాత్తమయినయాశయము, ఉదారమయినసంకల్పము,హరిహరరాయలలో రాజతేజము మెరసినది విద్యారణ్యుల వారిహృదయము కరగినది విద్యారణ్యులవారు విరూపాక్షపీఠమునకు ధర్మకర్తలు దేశకాలపాత్రములను దూరదృష్టితో యోజించి పరిశీలించినారు హిందూధర్మమునకు తగినయాశ్రయదోహదము లేనంగినచో ని హిందూజాతియే యంతరింపగలదని తెలిసికొన్నాడు ఏడుగడియలకాలము, శ్రీవిరూపాక్ష, శ్రీభండారమును హరిహరరాయలకు కొల్లయిచ్చి ఇచ్చవచ్చినంతధనమును గైకొనవలసినదని యాతనిని హెచ్చరించినాడు హరిహర

[illegible]

The king allows such freedom that every man may come and go and live according to his own creed without suffering any annoyance and without inquiring whether he is a Christian Jew, Moor or Heathen Great equity and justice is observed by all

[illegible]

Strict justice and truth are observed towards all by the Governors of the country ' అని చెప్పెను, "The country is so well populated that it is impossible in a reasonable space to convey an idea of it"

[illegible]

శుభ్రమైన నెయ్యి

మరియు

తాజా వెన్న

పలయువారు,

ది హైదరాబాదు

[illegible]

[illegible]

[illegible]

హైదరాబాదు - దక్కన్

ఆరుట్ల శ్రీ హనుమదాంధ్ర గ్రంథాలయ నివేదిక

ఈ నివేదిక గ్రంథాలయముయొక్క ౧ వ వార్షికోత్సవసందర్భమున చదువబడినది ఇందు ఆగ్రంథాలయముయొక్క పుట్టుపూర్వోత్తరములు తెలుపఁబడియున్నవి.

[అక్షయ సంII పుష్య ౘII 1 నుండి ధాత సంII పుష్య శుII 15 వరకు]

శ్రీముఖ సంII మార్గశిర శుII 5 (26-3-34 ఫ) నాడు స్థాపింపబడిన ఈ గ్రంథాలయము దైనందినాభివృద్ధిఁ గాంచుచు భాషాభిమానుల యౌదార్యబలమున క్రమముగా మాతృభాషాప్రచారము చేయుచున్నది

అక్షయ సంవత్సర మాఘ శుII 13 [తే 12-5-36/14 2-27] సోమవారం నాడు గ్రంథాలయ ప్రథమవార్షికోత్సవము శ్రీ మంగళేశగిరిరావు జాగీరుదారు గారి ఆధిపత్యమున జరుపఁబడెను. వారి సహాయము పొందితిమి. కాని, అనాటివరకు వారికిఅత్యవసరమైన కొన్ని పనులుండెను, అందుచే నిజాం రాష్ట్రమునందలి హైదరాబాదునుండి శ్రీయుత మాడపాటి హనుమంతరావుగారు, కాశీపురము రామచంద్రరావుగారు, వచ్చియుండిరి ఉపన్యాసము, కార్యదర్శి నివేదిక చదువబడెను. ప్రజామోదముతో మాడపాటి హనుమంతరావుగారు అధ్యక్షపీఠమలంకరించిరి. మధురమగు వాక్కులతో ఉపన్యసించిరి. కాశీపురము రామచంద్రరావుగారు గ్రంథాలయాభివృద్ధినిగూర్చి కొన్నిమాటలు చెప్పిరి. ప్రథమ ద్వితీయ వార్షికోత్సవముల వ్యయము నుదయతో, శ్రీ మహారాజా గారే భరించిరి

స్వంత భవన ప్రయత్నము

మహారా రా ఉన్నవ వెంకటరామయ్యపంతులుగారు స్వంతభవనము లేని కొరతనుదీర్చుటకు చందాల సమకూర్చుటకై వరంగల్లు, హనుమకొండ, హైద్రాబాదు, సికింద్రాబాదు అనాజిపురము రాయప్రోలు, నాగవరము, తంగెళ్లపల్లి, మొదలుగాగల సుమారు 3౦, ౪౦ గ్రామములకువెళ్లి, ఆంధ్రోద్యమప్రచారము చేయుచు రు 478 ల వరకు ఇతర గ్రామములందును, రు 177 ల వరకు యీగ్రామమందును ప్రోగుచేసి స్థలమునకై ప్రయత్నించిరి భవననిర్మాణమునకు ఎన్నియో ప్రతిబంధకములు సంభవించెను అప్పటికార్యదర్శిగారు వాటినన్నిటిని ఓర్పుతో సహించి కృషిసల్పిరి క్రమేణ ప్రజాదరణము లభించెను. బాగిపని వర్సింలు అను విశ్వబ్రాహ్మణయువకుడు కొలది ప్రతిఫలముతో, కూలిపడిపోయిన తనయింటిస్థలమును భవననిర్మాణమునకై సమర్పించెను. మా ప్రభువుగారిసన్నిధిన ఆజ్ఞాపత్రము ప్రసాదించుటకై వినతిపత్రము సమర్పించుకోబడెను శ్రీ శ్రీ మహారాజాగారు ఎంతో ఆదరముతో అనుమతికృపజేసిరి. నయా-తక చమారి అరుట్ల, నుండి నిషాన్ 53 వ తేది 19-12-1345 గల ఆజ్ఞాపత్రము లభించినది శ్రీయుత కొండా వెంకట రంగారెడ్డిగారును, శ్రీయుత అక్కినేపల్లి జానకిరామారావు జాగీరుదారుగారును, అప్పట్టున చాలా ప్రశంసనీయమగు సహాయముజేసియున్నారు ప్రభవసంవత్సర ఆశ్వీజ శుII 2 ఓనాడు ఉన్నవ వెంకటరామయ్యపంతులుగారిచే శంకుస్థాపన మొనర్పబడెను విభవసంవత్సర జ్యేష్ఠమాసమువరకు మందిరనిర్మాణము పూర్తిగావింపఁబడెను. భవన నిర్మాణమునుగూర్చి ద్రవ్యమొసంగిన దాతలపేర్లును, ఆదాయ వ్యయ వివరములును అనుబంధమునందు చూపఁబడినవి

నూతన భవన ప్రవేశోత్సవము

తృతీయ వార్షికోత్సవము

సుప్రసిద్ధాంధ్రులగు మహారా రా శ్రీ కొండా వెంకటరంగారెడ్డి హైకోర్టువకీలుగారి అధ్యక్షత క్రింద వి, వసంII ర జ్యేష్ఠ ౘII ౹౦ లు (8-9-37 / 13-6-28) బుధవారము నాడు జరుపదలచితిమి అధ్యక్షులవారు కొన్ని అనివార్యములగు కార్యములున్నందున రాజాలకపోయిరి తమతమ్ములైన శ్రీ కొండా నారాయణరెడ్డిగారిద్వారా సందేశమంపిరి హైదరాబాదునుండి శ్రీయుతులు మాడపాటి హనుమంతరావు, బూర్గుల రామకృష్ణారావు బి ఏ ఎల్ ఎల్ ,బి, మందుముల రామచంద్రరావు అదిరాజు వీరభద్రరావు, సురవరము ప్రతాపరెడ్డిగారు విచ్చేసియుండిరి,

భవన ప్రవేశోత్సవ లాంఛనము శ్రీ కొండా వెంకట నారాయణరెడ్డి గారి వలన జరుపబడెను. వార్షికోత్సవము శ్రీయుత మందుముల రామచంద్రరావు హైకోర్టువకీలుగారి అధ్యక్షత క్రింద ఉత్సవప్రదముగా జరిగినది

శ్రీయుత ఉన్నవ వేంకటరామయ్యగారు

శ్రీయుత ఉన్నవ వేంకటరామయ్య పంతులుగారు మాగ్రామములో సుమారు 1329 ఫసలీ నుండి పాఠశాలోపాధ్యాయులుగా నుండిరి వీరే గ్రంథాలయ స్థాపనము, భవననిర్మాణము చేసి, భజనసమాజము నెలకొల్పి, సామాజికులచే నాటకములు ప్రదర్శింపజేయుట మొదలగు అనేకసత్కార్యములను చేసిరి గ్రామమునకు పోస్టుసౌకర్యములుండుట ఆత్యవసరమని తలంచి 1335 ఫసలీలో గ్రామస్థులవలన రూ 2౦౦ లు సమకూర్చి, శ్రీశ్రీ మా ప్రభువుగారివలన రూ 1౦౦ల వరకు ద్రవ్యసహాయము మే గాక, వాక్సహాయమునుకూడ బొంది పోస్టాఫీసును ఇచ్చట నెలకొల్పజేసిరి జాగిరుప్రజల విద్యావిషయమున ప్రచారము చేసిరి. వీరి ఉపకారము, చిరస్మరణీయము.

తరువాత

తృతీయ వార్షికోత్సవము తరువాత 1341వ ఫసలీవరకు,నిలయాభిమానులే లేకయో,ఆభిమానులైనవారికిఆస్వతంత్రులగుటచేతనో,పత్రికలు రప్పించుటకు, తుదకు గ్రంథశుద్ధ్యమునకైనను గ్రంథములు లేకయుండుట పనజేయువారు లేమిని, ఏనాడును కొదువపడలేదు. అప్పటినుండి ఈ పత్రికకు గోలకొండ పత్రికాధిపతులు తమపత్రికను ఉచితముగా పంపించుచున్నారు. 1342 ఫసలీ నుండి పంతులుగారిశిష్యులగు కొందరుయువకులు, యథాశక్తి గ్రంథాలయాభివృద్ధి పాటుబడుచున్నారు

మా ప్రభువుగారు

నాటినుండి నేటివరకు, గ్రంథనిలయముపై ఆదరాభిమానములుగలిగి అప్పుడప్పుడు, సహాయము చేయుచునేయున్నారు నేటివార్షికోత్సవ మింతవైభవముగాజరుగునని మేము ఊహించియుండలేదు శ్రీరాజాగారు, వ్యయకార్య నిర్వహణ,భారమంతయు తామేవహించినారు "మన్నింపు యీగ్రంథాలయము శ్రీవారియొక్కయు వారిపౌత్రులయొక్కయు సత్పాలనక్రింద వృద్ధిగాంచుచుండుగాక" యని కోరుచున్నాను గ్రంథాలయమున కనుబంధముగా, భజనసమాజము స్థాపించి సుమారు 12 సంవత్సరములనుండి, ప్రతి శుక్రవారము నాడు గ్రంథాలయ భవనమందే భజన జరుపబడుచున్నది ఈభజనసామాజికులు ఉత్సవసమయములందు గ్రామాంతరములకువెళ్లి, భజనలుసల్పుటయేగాక, స్వచ్ఛంద సేవకులుగా పని చేయుచుందురు. పండుగ సమయములందు నిలయభవనములో, నాటకప్రదర్శనములు, హరికథలు జరుపబడుచుండును.

శ్రీయుత అక్కినేపల్లి జానకి రామా రావు గారు, జాగీర్దారు, కొండగడప.

వీరు గ్రంథాలయమునకు రు 100--0--0 ల విరాళ మొసంగి పోషకులైరి

యువ నామ సంII పుష్య ౘII 1 నుండి ధాత సంవత్సర పుష్య శుII 15 ల వరకు

ఆదాయ వ్యయములు

ఆదాయము

	రు. అ. ప
సంవత్సరారంభమున నిలువ	0- 0-0
విరాళములు	145-12-5
చందాలు	5- 8-0
మొత్తము	151- 4-5

వ్యయము

	రు. అ. ప
పుస్తకములు	2-10- 0
పత్రికలు	6- 5- 0
పోస్టు వ్యయము	1- 1- 8
పారిశుద్ధ్యము	1- 0- 0
గోడల గచ్చుబండలు కిటికీలు మొదలగునవి	116- 0-11
పుస్తకభాండ్ల కూర్పు	14- 3- 6
మొత్తము	141- 5- 1
పోగానిలువ	9-15-4-

గ్రంథములసంఖ్య—

ఆంధ్రగ్రంథములు	460
సంస్కృతగ్రంథములు	7
ఉర్దుగ్రంథములు	16
హిందీగ్రంథములు	5
ఇంగ్లీషుగ్రంథములు	8
కన్నడగ్రంథము	1
మొత్తము	497

స్థానికావసరముల బట్టి ప్రతిదినము పగలు గం 12 ల నుండి గం 1 వరకు రాత్రి గం 8 లనుండి గం.10ల వరకు గ్రంథాలయ భవనము తెరువఁబడుచుండును

పత్రికలు—

1 గోలకొండపత్రిక [తెలుగు]పత్రికాధిపతులుచితముగా పంపుచున్నారు

2 రయ్యతు పత్రిక [ఉర్దు]

గ్రంథాలయభవననిర్మాణమునకై ద్రవ్యమొసగినదాతలనామములు

అక్కినేపల్లి జానకిరామరావుగారు రు	55
ఉన్నవ వెంకట రామయ్యగారు	4౦
ఇటికాల చెన్నారెడ్డి గారు	25
కొండా వెంకట రంగారెడ్డి గారు	25
వరకాంతం లింగారెడ్డి గారు	2౦
నాళ్ల నాగయ్యగారు	18
చినవెంకయ్య గారు	16
గుజ్జా వీరారెడ్డి గారు	15
పెదవెంకయ్యగారు	14
పసునూరు నర్సయ్యగారు	12
భద్రయ్యగారు	11
పులికంటి నరసింహారావు గారు	1౦
ముసుకుఅనంతరెడ్డిగారు	1౦
గోపాలురెడ్డి గారు	1౦
చింతపల్లి నర్సిరెడ్డి గారు	1౦
వేముగంటి నరసింహారావుగారు	1౦
మాదా రామయ్యగారు	1౦
రాజాబహద్దర్ వెంకటరామారెడ్డిగారు	1౦
రంగుపంతులుకిషన్‌రావుగారు	8
కాలెపల్లి మల్లయ్యగారు	8
వనపర్తి నరసయ్యగారు	7
రాం రావు గారు	6
శ్రీపాతినర్సిరెడ్డిగారు	5
సురవరం ప్రతాపరెడ్డి గారు	5
బి. యస్ శెట్టిగారు	5
కాతవల్లి నారాయణగారు	5
తమ్మర శివయ్యగారు	5
రామకృష్ణారెడ్డి గారు	5
పూరె మల్లయ్యగారు	5
దాసం నరసింలుగారు	5
ఆరుట్లరైతులు	25
చిల్లర విరాళములు	17౦
మొత్తము. రు	655

వ్యయములు

ప్రయాణఖర్చులు	14-1౦-౦
గోడలు	163- ౦-8
యినుము	4-15-6
స్థలము ఖరీదు	8-౦-౦
రాయి	48-12-6
వడ్లవాండ్లకు	27-3- ౦
చిల్లరవ్యయము	7-3-6
సున్నము	2-౦-౦
కట్టెలు	143-8-8
కమ్మరివాండ్లకు	6-9-4
బండ్లకిరాయి	78-4-౦
పెంకు	35-0-0
మొత్తముభవననిర్మాణమునకు	540-15-6

మందుముల రామచంద్రరావుగారు	5	పుస్తకములు	70-0-6
మామిడిపల్లి వెంకటేశ్వరగుప్తగారు	5	తృతీయవార్షికోత్సవము	44-0-0
చామినేని వీరయ్యగారు	5		——
గోపర్తి ఉమాపతిగారు	5	మొత్తము	600-0-0
సుబ్బరావు వెంకయ్యగారు	5	ఆస్తి వివరము	
వరకాంతం నారాయణ రెడ్డిగారు	5	పేరు	విలువ
మాడపాటి రామకృష్ణేశ్వరరావుగారు	5	భవనము	677- 7- 6
బూర్గుల నారాయణరెడ్డిగారు	5	పుస్తకములు	200- 0- 0
కొండ మల్లయ్యగారు	5	నిలువ ధనము	9-15- 4
చీకటిమల్ల సీతారామయ్యగారు	5	పటములు (8)	5- 0- 0
హనుమంత నర్సింలుగారు	5	వ్రాతపలకలు బల్లలు	10- 0- 0
పంచిరెడ్డి కృష్ణారెడ్డిగారు	5	నాటకపు వస్తువులు	15- 0- 0
గొబ్బూరు రామచంద్రరావుగారు	5	భజనసమాజపు వస్తువులు	22- 0- 0
వింజమూరు రామచంద్రరావుగారు	5	మొత్తము	939- 6-10

ఆర్. గోపాల్

జనరల్ క్యాప్ మర్చంటు

ప్యూరెక్ స్యూటర్స్, వులెన్ అండ్ కాటన్ సాక్స్, గ్లోవెస్ మొదలైన అన్ని రకముల కాటన్ అండ్ సిల్కులో, ఫ్రాక్స్ అన్నిరకములు, సిల్కు-లైనింగ్ కాటన్ దస్తీలు, ఫర్ ఫోల్డింగ్, చెస్టర్ ఫోల్డింగ్, సాలార్‌జంగ్ షేప్, కాశ్మీర్ వులెన్ మొదలైన అన్నిరకముల టోపీలు సిద్ధముగా దొరకును

ముఖ్యముగా గమనింపుము.—ఆర్డర్లపై కోరినప్రకారం టోపీలనుయిరువదినాలుగుగంటలలో తయారుచేసి యివ్వగలము

ఆర్. గోపాల్
జనరల్ కాప్ మర్చంటు
బస్‌స్టాండ్ కోటీ, సుల్తాన్‌బజార్, హైదరాబాద్ (దక్షిణ)

సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, లిమిటెడ్

హెడ్ ఆఫీసు బొంబాయి

ఈ సంవత్సరము బ్యాంకుయొక్క 1911–1936 సిల్వరుజూబిలీజరుగును 25 సంవత్సరములు అభివృద్ధికరమగు బ్యాంకింగు సుఖముగ నైజాంరాష్ట్రములోని బ్రాంచీలు హైదరాబాదు, సికింద్రాబాదు ఔరంగాబాదు జాల్నా సేలూ రాయచూరు లాతూరు వరంగల్

ఇతరబ్రాంచీలు — ఆగ్రా అహమదాబాదు అమృతసర్ కలకత్తా కొన్పూరు కొచ్చిన్ కోయంబత్తూరు ఢిల్లీ డక్కా దొర్నాకులం, గోరఖపూరు జైపూరు హైదరాబాదు (సింధు) జామనగరు, కరాచి లాహోరు లక్నో లాయల్‌పూరు మద్రాసు నారాయణగంజ్ పెషావర్ రంగూన్ షోలాపూరు సుక్కూరు సర్గోదా సూరత్—

యివిగాక దగ్గరదగ్గర 50 సబుఆఫీసులు పే ఆఫీసులు ఇండియా మొత్తముమీదనున్నవి దక్షిణముండియా పెంటములలో 40 ఏజన్సీఏర్పాట్లు వున్నవి అన్నివిధములైన బాంకింగుపనులు జరుపబడును

ఇ. థామస్
ఏజంటు హైదరాబాదు (దక్కన్)

ఆయుర్వేద ఆశ్రమ ఫార్మసి, లిమిటెడ్

అహమదు నగరు

సలహావైద్యులు — వైద్య పండిత గంగాధర శాస్త్రి గోనె

రక్తదోషాంతకము (రి-జిస్టర్డు)

సీసా 1 కి 1 రూపాయి కిల్లారు · మహసూలు ఖర్చుగాక

ఈఔషధము రక్తమును శుద్ధిచేయుటకు లాభకారి ప్రశస్తము మంచిగ అగును మూత్రవిరోధకము గా విడలును ఆకలి అధికముగ పుట్టును జీర్ణశక్తి కలిగి చును శరీరము ఎల్లప్పుడు ఆరోగ్యముగ నుండును ఈఔషధము బాగుగ యుక్తముగ ప్రయోగించిన లాభముచేకూరును గోనేరు గజకర్ణ వేడి దద్దుర్లు నెత్తురు డిపోవుట, మొదలగు అన్నివిధములైన అంటురోగములకు అవ్యర్థము ఇది మీకు ఒకసారి వాడిన మీకే విశదమగు కొనుటకు మీరు నేరుగా కార్యాలయము లేక ఏజంట్లనుండి తెప్పించుకొనుడు

ఆయుర్వేదపు అన్నివిధములైన శాస్త్రీయమైన ఔషధములు దొరుకును

నిజాంరాష్ట్రమునకు ప్రతిచోట ఏజంట్లు కావలెను

1వ శాఖ	3 వ శాఖ
ఆయుర్వేద ఔషధాలయం	భూపాయి గలుకోడు
కొత్వాలుకోవిడి పూనా సిటీ	అమరావతి (బిరారు)
2వ శాఖ	4 వ శాఖ
గ్యానకొంపవాడి గోపా	సుల్తాన్‌బజారు హైదరాబాదు - దక్కన్
గిర్గాం బొంబాయి నం 4	

బొంబాయి పెన్ స్టోరు

(పత్తరుమసీదువద్ద, గౌలిగూడెం)

అన్నివిధములైన పౌంటెన్ కలములు అమ్ముటయు, బాగుచేయుటయు. జరుగును కలములపై పేరు చెక్కబడును

ఆపరేషన్ లేకుండ

నరిబీజము బుడ్డ బిలక, వాపు పోటు యెంతకాలమునుంచి ఉన్నప్పటికి అపరేషన్ అవసరములేకుండగా లోపలికి పైకి మందుల వల్ల గ్యారంటుగా కుదర్చబడును 1 మాసములో గుణముకేకపోతే మీసొమ్ము మదరాయిచ్చుటకు గ్యారంటు 1 నెల కిందుమందులు రు 10 పో ఖర్చులు 0-8-0

డా రత్నం బ్రదర్సు మెడికల్ హాలు, మలకపేట హైదరాబాదు

మాచందాదారులకు

తమ ఉత్తర ప్రత్యుత్తరములలో చందా నంబరు తెలుపవలెను లేదేని జవాబు ఇవ్వబడదు తమ లేఖలు మేనేజరు పేర వ్రాయవలెను,

నో — చందా నంబరు తమకుపంపుపత్రిక పైన వుండును

తెల్ల వెంట్రుకలు

అకాలములో అల్లగా నెరిసిన వెంట్రుకలు కుదుర్లనుంచి శాశ్వతముగా నల్లబడును అప్పటి కప్పుడు పోయే మీసాలు వేరంగుకంటిది కాదు 3 రోజులలో కొంతగను మంచి ఫలితం గ్యారంటు 1 సీసా రు 2 పో ఖ 8

డా రత్నం బ్రదర్సు మెడికలుహాలు మలకపేట హైదరాబాదు

ప్రసిద్ధ లోకాయుర్వేద
కస్తూరి మాత్రలు
జలుబు జ్వరము దగ్గులకు బాలురకు చాల ఉపయోగము
సీసాంకి రు 0-8-0
శ్రీసీతారాఘవ ఔషధాలయం
మైసూరు
ఏజంట్లు —చగన్‌లాలు నారాయణజీ అత్తరు వ్యాపారులు
హైదరాబాదు దక్కన్

క్షయ, ఉబ్బసం, దగ్గు

శ్వాస, ఆయాసం దగ్గ శ్లేష్మకాతలు శ్లేష్మముపడుట అకలిలేకుండుట నిద్రపట్టకుండుట వగైరా 3 రోజులలో గుణంచూపకపోతే మీసొమ్ము మదరాయిచ్చుటకు గ్యారంటు 1 సీసా రు 10

డా రత్నంబ్రదర్సు, మెడికలుహాలు మలకపేట హైదరాబాదు

—— Welcome ——

మంచితరుణము! · ప్రారంభవిద్య బోధకులకు · త్వరపడుడు!!

మహాఘనతవహించిన
శ్రీశ్రీ నిజాంప్రభువుగారి రజతోత్సవసందర్భమున

సికింద్రాబాదు 3913 మార్కెట్టువీధిలోనున్న మాపుస్తకముల షాపుకు విచ్చేయుడు తమ బాలబాలికలకు ప్రదమ శిక్షకుపయోగింపు మద్దలొల్కు శైలిలోగల వాచకములు, శతకములు, చిన్నచిన్న కథావాచకములు, గణితశాస్త్రములు, నీతివాక్యము, అక్షరగీతములు బొమ్మలకార్డులు, అవి,యివి,అనవేల సమస్త సంస్కృతాంధ్ర ఆంగ్ల, అరవ, ఉర్దూభాషలలో బడయగలరు కోరికపై కేటలాగుపుచితము

మరవకుడు!! · తప్పకదయచేయుడు!!

రజతోత్సవసందర్భమున తప్పక విచ్చేయవలసినస్థలము

తప్పకదయచేయుడు!! · మరువకుడు!!

వేంకట్రామ & కో.

హనావా

కొటుమేర్వానీలగురించి
మేలైనవస్త్రము.

అన్ని పెద్దదుకాణములలో
చికుర్గా సీ.

పదర్శనశాల మొహియుద్దీన్ బిల్డింగు ఆబిద్ రోడ్

భారతదేశమున ఇనుము ఉక్కు కంపెనీల సమ్మేళనయత్నము

బొంబాయి, ఫిబ్రవరి ౧౦—

టాటాకంపెనీ భారతకంపెనీ ఒకటిగాచేరి భారతదేశపు ఇనుము, ఉక్కు వ్యాపారమునకుచెందిన ఒక పెద్దకంపెనీ స్థాపించవలెనని ఒక సంవత్సరమునుండి ప్రయత్నించుచుండిరి వీరిప్రయత్నములు విఫలమైనవని తెలియుచున్నది— ఈయందర్భమున భారతప్రభుత్వము సగూర్చి కంపెనీలు ఆలోచించుచున్నారు—



బహిరంగవిజ్ఞప్తులు

నిజాం కర్ణాటక ప్రథమ పరిషత్తు

నిజాంరాష్ట్ర కర్ణాటకుల సర్వతోముఖాభివృద్ధికొరకు ప్రయత్నించుటకును, వెనుకబడియున్న వీరియందైకమత్యము కలిగించి సంఘశక్తిని వృద్ధిపరచుటకును కర్ణాటకసంస్కృతి, సాహిత్యము కళలసంవర్ధనముకొరకును నిజాంరాష్ట్ర కర్ణాటకమందు వివిధమైన ప్రయత్నములు జరుగుచున్నవి వీటినన్నింటిని ఏకముఖముగాజేసినప్పుడుటకు కర్ణాటకోద్యమము వ్యాపింపజేయుటకు కర్ణాటక ప్రథమపరిషత్తుకు రాజధానియైన హైద్రాబాదునగరమందు జరుప నిశ్చయించనైనది ఇప్పటికాలమందలి ప్రపంచపరిస్థితు లెరిగినవారిలో సభలయొక్క మాహాత్మ్యము తెలియనివారులేరు. నిజాంరాష్ట్ర కర్ణాటకులకును ఇదివిదితమే మనదేశమున సాహిత్యసభలుజరిగినవి ధర్మపరిషత్తులు సమావేశమైనవి, ఈసంస్కరణసభలు, వీరశైవ సమ్మేళనములుకూడినవి.

కానిఇప్పుడు జరుగనున్న సభాస్వరూపము కొంతవేరుగానున్నది ఇదినిజాంరాష్ట్ర కర్ణాటకుల ఆర్థిక, సామాజిక విద్యా సాహిత్యవిషయిక సమస్యలను పరిష్కరించుటకును, పరిష్కరింపబడినసమస్యలను క్రియారూపమునకు తెచ్చుటకును కరకణముకట్టిన సంస్థయైయున్నదికనుక నిజాంరాష్ట్ర కర్ణాటకులందరును ఎన్నలు పెద్దలు దీనియందు పాల్గొనవలసి యున్నది పరిషత్తువారందరిదైయున్నది వారే ఈపరిషత్తునకు అంగనిర్మాణము కలిగించవలసినవారు ఈకారణమువలన కర్ణాటకసోదర సోదరీమణులందరు ఆహ్వానసంఘ సభాసదులైకాని, ప్రతినిధులైకాని పరిషత్తును జయప్రదముగా జరుగునటుల చేయగలరని ప్రార్థన

ఈపరిషత్తు మహుమ నిజాంప్రభువుయొక్క రజతోత్సవసందర్భమందే అనగా ౨౨—౨౩ ఫిబ్రవరి ౧౯౩౭ ౨౧—౨౨ ఫర్వర్డి ౧౩౪౬ ఫసలి సోమ,మంగళవారములందుత్రూపుబజారులోని ఎక్సెల్సియరుథియేటరునందు సమావేశమగును, రాయచూరులోని సుప్రసిద్ధ న్యాయవాదులైన పండిత పి కప్పరావుగారు అధ్యక్షులుగానుండుటకు దయతో అంగీకరించినారు. హైద్రాబాదునకు వచ్చిపోవువారికి సెలవులున్నవి మరియు తగ్గింపురైలుచార్జీగల సౌకర్యముగలదు కనుక కర్ణాటకులు ఈయవకాశమును ఉపయోగించుకొన ప్రార్థన

ఆహ్వానసంఘ సభాసభ్యత్వపురుషము రూ ౫
ప్రతినిధి రుసుము రూ ౧

సభా కార్యక్రమము

౨౧-౨-౪౭ సోమవారమునాడు మధ్యాహ్నము ౨ ఘంటలనుండి అధ్యక్షులవూరేగింపు, సాయంత్రము ౩ గం నుండి ౫ గం వరకు అధ్యక్షునిఉపన్యాసము ౨౨-౨-౪౭ మంగళవారమునాడు ప్రాతఃకాల ౮ గం నుండి ౧౧ గం సభ, మధ్యాహ్నము ౨గం నుండి ౫గం. సభ.

ఇట్లు
ర మాచార్యులు వకీలు
ఆహ్వాన సంఘాధ్యక్షుడు

ఉపాధ్యక్షులు
౧ గోపాలరావు అడ్వొకేటు
౨. చూగీశేషగిరిరావు జాగీర్దారు
౩. బి జి చిమలగి
౪. మెహబూబయ్యాదు మహామ్మద అబ్బా
౫. లింగప్ప [illegible]

కార్యదర్శులు
౧ జనార్దనరావు వకీలు
౨ కరద్రిశీనివాసరావువకీలు
౩. కృష్ణశర్మ
గుడగుంటె కృష్ణాచార్యులు కోశాధ్యక్షుడు.

పీసరిపీరన్న పంతులుగారికి బహిరంగలేఖ

మీరు సుమారు సంవత్సరము ముందు మా గ్రామము [తిరుమలగిరిబజారుకు] ప్రచారార్థము వచ్చియుంటిరి మీకుజ్ఞాపకముండవచ్చును అప్పుడు మీయొక్క ప్రచారమును మీవాక్చాతుర్యమును చూచి చాల సంతోషించినాను మీయొక్క ప్రచారమూలముగా హిందూ సంఘము త్వరలోవృద్ధికిరాగలదనినమ్మితిని ఇంతలోను మీరుయితరమతములోకలిసినారని పత్రికలలో చూచితిని మీరు మతాంతరులగుటయేగాక యితరులనుకూడ ప్రోత్సహించుచున్నారట ఇది మీస్వబుద్ధిగా ఆచరించునట్లు లేదు యెవరో వారిస్వలాభముకొరకు మిమ్ముల ప్రోత్సహించియుందురు మతపరివర్తనమైనంతమాత్రమునచే స్వర్గములభించునవిశలంచితిరా లేక కీర్తి గడించుకొంటిరా? ఇవిమాత్రముకల్ల. లోకజ్ఞానమెరింగిన మానవుడెవ్వడుగానిమీరలలోపడరు మీరుచేయుకార్యము లోకమునకు స్పర్థనుగాపరిణమించును ఇకమీదటనైనను మీస్వబుద్ధితో ఆలోచించుకొనుడు.యితరుల కుతంత్రపుప్రోత్సాహమును నమ్మకుడు ఇతరులనుకూడ ప్రోత్సహింపకుడు–

ఇట్లు
కె నారాయణగుప్త

నిజామాబాదుజిల్లా రెడ్డియువతులకు విజ్ఞాపన

నిజామాబాదుజిల్లాలో బాల్యవివాహములు చక్కగా పరిపాలింపబడుచున్నవి–ఇక్కడ పిల్లలకు అయిదు వత్సరములురాగానే తల్లిదండ్రులు ఆహారనిద్రలను యెడబాయుదురు పిల్లలపెండ్లిండ్లచింత పడిచుచున్నందును యెనిమిది వత్సరముల దాటిన కన్యాదానఫలము దక్కదని చెప్పు పంచాంగము, బ్రాహ్మణుల వాక్యములు నిక్కమనితలంచెదరు. తప్పి యెనిమిదివత్సరములు దాటినచో రజస్వల కాకూడదను భయము అతిబాల్య వివాహములు అన్నివిధములకష్టనష్టములనే కలిగించుననుసంగతి ఎన్నియోసారులు ఘోషించబడినవే బాల్యవివాహములు. మాని బాగుగా విద్యగరపి, వితంతువులను పునర్వివాహము జేయుటయే శ్రేయమని తోచుచున్నది

ఇట్లు
రెడ్డి స్త్రీ

క్షయకు

ఒకటే బలవర్ధకౌషధము

టి. బి. క్యూర్

ఎ. ఎల్. డి. సోజాఅందువున్నను.

2773
74 మార్కెట్టుస్ట్రీటు

సికింద్రాబాదు

స్త్రీలవంధ్యత్వం

స్త్రీల్యంవంధ్యత్వలక్షణం అని చరకాచార్యులవారు చెప్పినట్లు స్త్రీలు హిస్ట్ర ప్రతిమాసమున సరిగా జారిగా కామంయుటచే వాతంపెరిగి లావుగా చిరిసినవారికి సంతానంకలుగదు మామందు సేవించిన శరీరం లాఘవం,బలుపు తగ్గ గర్భంధరించును 1 సీసామందు రు 1రూ, వి, పి, 0-8-0

డాక్టర్ ధన్వంతరి స్వస్థ చికిత్సాలయం
252 బి కుత్బి గూడ, హైద్రాబాదు.

(ప్రతులన్నియు ఖర్చైనవని తెలిసి ఇంకెవ్వరు కొనుటకు [illegible] దొరకదని నిరాశచెందుచున్నారు.)

అట్లాగ
ఆలసించి నిరాశ చెందకుడు!

నిజాంరాష్ట్రపరిపాలనము

ఇకకొలది ప్రతులుమాత్రమే యున్నవి.
౧౦౦ పుటలు — ధర ౬ అణాలే.

కొంతకాలములో ప్రతులన్నియు ఖర్చైన
మరల విచారించిన ఫలమేమి!

పెండు ప్రతులకన్న ఎక్కువ తెప్పించువారికి వి పి గా పంపబడును ఒక్క ప్రతికొరకువారు టపాటికెట్లు పంపవలెను. దొరకుచోటు "మేనేజరు గోలకొండపత్రిక"

రాబోవు గ్రంథము

జాగీర్లపరిపాలన

ఇందు పాయగాలు, సంస్థానములు, జాగీర్లు, వీని వివరములు వారి అధికారములు అన్నియు విపులముగాయుండును.

మ మ వ నైజాం స్టేటు రైల్వే

నోటీసు

హైదరాబాదునుండి మద్రాసువరకును, శికింద్రాబాదునుండి బెంగుళూరు సిటీవరకున్ను వెళ్లు ప్రయాణీకులకు ప్రత్యేకరైలుపెట్టె—

మద్రాసు, ఉదకమండలము, కూనూరు మొదలైన ప్రదేశములకు పోయి వచ్చు ప్రయాణీకుల సౌకర్యార్థము, 1. 2, 3 తరగతులు గలిగిన ఒక పెద్దరైలు పెట్టె హైదరాబాదు బి. జి. నుండి శికింద్రాబాదు మీదుగా మద్రాసుకు, నైజాంస్టేటు రైల్వేలో నెం. 1. అప్ మరియు 2 డౌన్ ప్యాసింజరు బండ్లలోను కలకత్తానుండి మద్రాసు మెయిల్‌లోను ఏర్పాటు చేయబడినది. యీరైలుపెట్టె 1వ మార్చినుండి 30 జూన్ 1937 వరకు అమలులోయుండును.

16 వ ఫిబ్రవరినుండి 30 జూన్ 1937 వరకు శికింద్రాబాదునుండి బెంగుళూరు సిటీవరకు నెం 86డౌన్. మరియు 85అప్ ప్యాసింజరుబండ్లలో 1, 2 తరగతుల ప్రయాణీకులకు యీరైల్వేలోను, సౌత్ ప్యాసింజరు, బెంగుళూరు మెయిల్ రైళ్లలోను త్రూగా ప్రత్యేకపెట్టె ఒకటియుండును. యిదివరకున్న మూడవతరగతిపెట్టెగాక యీసౌకర్యము ఎక్కువచేయబడినది.

చీఫ్ ట్రాన్స్‌పోర్టేషన్ సూపరింటెండెంటుఆఫీసు
శికిందాబాదు దక్కన్
ఫిబ్రవరి 12-1937

బైఆర్డర్
ఎ. డబ్ల్యువాట
ఆఫీ. చీఫ్ట్రాన్స్‌పోర్టేషన్
సూపరింటెండెంటు

అందరికోరిక

పై

భోజనవసతుల పర్యాప్తము
గోషాస్త్రీలకు ప్రత్యేకగది

రాయల్ హోటల్

నాంపల్లి స్టేషన్ కెదురుగా

[illegible]

తెలంగాణా వార్తలు

సహస్రావధానసభ

[విలేఖరి]

హనుమకొండ.

"సహస్రావధాన చతురానన" బిరుదాంకితులగు బ్రహ్మశ్రీ జంధ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రిగారు హనుమకొండ వరంగల్లుపురములలో తమ సహస్రావధానప్రదర్శనము నాలుగుదినములు జరిపించి యసహాయమగు ధారణాశక్తియు కవితాశక్తియు ప్రదర్శించి జయప్రదముగా ముగించి సభ్యుల నానందపరవశుల గావించిరి.

పరీక్షకులు నిర్ణయించిన ప్రశ్నములు వేయింటిని దినమునకు రెండువందలవంతున జ్ఞాపకము చేసికొని తొలుత ఐదుదినములలో ప్రశ్నలన్నింటిని ధారణచేసిరి. ఒకదినముమాత్రము విశ్రాంతితీసికొని సహస్రప్రశ్నములకు ప్రత్యుత్తరము ఒకటినుండి వేయిలోగా ఎటులడిగిన నటుల నిరాఘాటముగా జెప్పి వర్ణనాంశములకు జిత్రపటములకు బద్యరూపమున బ్రత్యుత్తరము చెప్పి సభ్యుల నానందమగ్నుల గావించిరి. కవితాసభ రెండుదినములు వరంగల్లులో జరిగెను. అందు శాస్త్రిగారు వెయ్యిప్రశ్నములలో కొన్నింటికి సదుత్తరములొసంగి మిగిలినవాని హనుమకొండసభలో బూర్తి గావించిరి. మొత్తము వెయ్యిప్రశ్నములు, నాలుగుదినములు, అఖండధారణతో అసదృశకవితాధారతో పద్యరూపముగ జెప్పుటయే గాక సమస్యాపూరణము, సభ్యులకల్పనములు పద్యరూపమున జెప్పుట మొదలగు కవితావినోదములతో సభ్యులను తన్మయులను గావించిరి. కేవల కవిత్వాంశములే గాక అలంకారములు, నాయికా నాయకలక్షణములు ప్రత్యేకముగా లక్షణయుక్తముగ జెప్పుటయే గాక దృష్టాంతశ్లోకములు ప్రతాపరుద్రీయమునుండి యుదాహరించి సభ్యులకు హృదయరంజకముగా ధారణ ప్రదర్శించిరి. కొల్లకొండిఅంకెలు, విడిఅక్షరములు, ఏకవర్ణములు, ఘనములు, ఘనతరములుగూడ వేయి ప్రశ్నలలో జేర్చి ప్రత్యుత్తరమొసంగిరి. చిత్రపటముల పయిని సంగబడిన ౫౦౦ ప్రశ్నములకు బద్యరూపముగ వర్ణనతో ప్రత్యుత్తరమొసగి అసదృశమగు ధారణ వెల్లడించిరి. సంపూర్ణముగ నిర్వహించిన వేయిప్రశ్నములలో ఏకవానియందేని ప్రమాదము రాలేదు. ప్రశ్నమునకు ప్రత్యుత్తరమొసంగుటలో ఆలోచనము గాని అలక్ష్యము గాని లేదు. ఇట్లు అసాధ్యమగు సహస్రావధానము జయప్రదముగా నిర్వహించిన శాస్త్రిగారి అఖండమేధాశక్తి సభ్యులకు ఆశ్చర్య విస్మయములు కలుగజేసినదనుటలో వింతలేదు.

సహస్రావధానిగారికి సన్మానసభ హనుమకొండ రాజరాజనరేంద్ర గ్రంథాలయమున జనవరి ౧౯వ తేది మహావైభవముగా జరిగెను. నాటిసభకు కాళోజీపండితులగు శ్రీమాన్ టి వేంకటరమణాచార్యులుగారు అధ్యక్షతవహించిరి. హనుమకొండవారలు, వరంగల్లువారలు స్థానిక [illegible] గ్రంథాలయమువారు [illegible] ఘాలయమువారు కాళోజీ [illegible] వస్త్రరూపముగను, ధనరూపముగను సత్కరించిరి. మొత్తము మీద శాస్త్రిగారికి సత్కారముక్రింద మూడువందల [illegible] శాస్త్రిగారి [illegible] కప్పులకు [illegible] సమర్పింపబడినది. సభానిర్వాహణము [illegible] మదిగొండ [illegible] లింగశాస్త్రిగారును, [illegible] శాస్త్రిగారు [illegible] రూపమున [illegible] శాస్త్రిగారు [illegible] పద్యరూపముగా [illegible] లతో [illegible]

[illegible]

శ్రీమృత్యుంజయ వేణుగోపాల భజనసమాజము

[విలేఖరి]

మొగిలిగిద్ద, ౨౬-౮-౪౬ ఫ

ఈ భజనసమాజము మొగలుగిద్దలో శ్రీయుత పంచాంగి కృష్ణమూర్తిగారిచే స్థాపింపబడెను, ఈసమాజము భక్తిప్రబోధమునకు విజ్ఞానాభివృద్ధికి స్థాపింపబడినటుల తెలియుచున్నది ప్రతిశనివారము రాత్రి ౯-౩౦ గంటలనుండి భజన ప్రారంభింపబడి ౧౧-౩౦ వరకు ముగింపబడును ఈసమాజమున కధ్యక్షులు శ్రీయుత ఆకారపు శంకరయ్యగారు కార్యదర్శి దండు శివలింగయ్యగారు కోశాధ్యక్షులు శ్రీయుత కొత్తూరు కేశవులుగారు, కార్యనిర్వాహకులు శ్రీయుతులు గాండ్లవీరమల్లయ్య కట్టా వెంకయ్య దండునర్సింలు వీరుగాక పదిహేను దెండుగురు సభ్యులుగూడగలరు. ఈసమాజములో ప్రవేశింపదలచువారు ప్రతిశనివారము ఒకఅణా, అరణా యథాశక్తి చెల్లింపవలయును ప్రస్తుతము సమాజములో నొక హార్మోనియము, ఒక తబలా, మరియు ౧౨ జతల తాళములు గలవు, ఈసమాజమువారు గోలకొండపత్రికను సమాజపక్షమున తెప్పించుకొనుటకు వాగ్దత్తమొనర్చినదేగాక మరియు రెండుమూడుపత్రికలు గూడ తెప్పింపదలచిరి ౧౫-౮-౩౬ వ తేది దుర్గ్యం తాలుకాదారు గారు ఈ గ్రామమునకే వేంచేసినప్పుడు మాతృభజనాలయ మొకటి గట్టించుటకు స్థలమునకై దరఖాస్తునుగూడ నర్పించుకొనినటుల తెలియుచున్నది ఈసమాజమువారు కేవలము భజనలచే కాలముగడుపుటయేగాక గ్రామమునకరుదెంచు తగుపండితులచే ఉపన్యాసములు, పురాణములు, హరికథలు అప్పుడప్పుడు జరిపించుటకేర్పాటుజేసికొనియున్నారు ప్రస్తుతము భజనమందిరమునకు తగుస్థలము దొరకనందున సమాజాధ్యక్షులగు ఆకారపు శంకరయ్యగారియింటిలోనే భజనలు జరుపబడుచున్నవి. వీరిప్రయత్నమునకెల్లరు తోడుపడుదురుగాక

—

మా చందాదారులకు

తమ ఉత్తర ప్రత్యుత్తరములలో చందా నంబరు తెలుపవలెను. లేదేని జవాబు ఇవ్వబడదు. తమ లేఖలు మేనేజరు పేర వ్రాయవలెను.

నో — చందానంబరు తమకుపంపుపత్రిక పైన వుండును

మాదిరాజు రామకోటీశ్వరరావుగారు సక్రమ కార్యప్రణాళిక నిర్ణయించిరి ముఖ్యముగ వ్యాకరణశాస్త్రిగారు నిలువబడి యింతటి భూరిసత్కారము సహస్రావధానిగారికి జరుగుటకు దమపలు కుబడి మహయోగించుటేగాక ఏకదీక్షతో నీకార్యభారమునిర్వహించి శాస్త్రిగారి సత్కారించుటలో, వైచేయినంగుటలో వరంగల్లునకు బ్రతిష్ఠచేకూర్చిరి. గాన స్థానికులకు వారికికృతజ్ఞులు. శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రిగారు, ఇన్నంతకాలము హనుమకొండ వరంగల్లు పురములు కవితామండితములైనవి. [illegible] సహస్రావధానిగారి అవధానపద్యములు, [illegible] బ్రతు [illegible] జరుగనున్నవి.

ఆంధ్రోద్యమ ప్రచారకుని రాక

[విలేఖరి]

సిద్దిపేట ౯-౨-౪౬

నేడు ఈమాన మహేశ్వరాంధ్ర భాషానిలయమున సాయంత్రము ౬ గం కు జరిగిన సమావేశములో ఆంధ్రోద్యమ ప్రచారకులగు శ్రీయుత మంత్రిప్రగడ వెంకటేశ్వరరావుగారు ఉపన్యసించి చాలావిషయములను చెప్పి జ్ఞానసంఘమునకు పిలిచి కొన్నిప్రబోధగీతములు చదివిరి

ఇక్కడయువకులలో యే కొలదిమంది కోతప్ప, మిగిలినగ్రామస్థులకు గొప్పగొప్ప షాహుకారులకు, పంఘమనేమిటో దానియుద్దేశమేమిటో, యెంతమాత్రము తెలియదు.

౪-౫ రిన, వారపత్రికలు వచ్చుచున్నను, ఎవరునుశ్రద్ధగా చదువరు ఎవరైనప్రచారకులు, యేర్పరచిన సమావేశము వకురారు, ఎవరైనసత్పురుషులు ఆదర్శకమగువిషయములను చెప్పి యేదైన గ్రంథసంఘమో, మరేసంస్థనో యేర్పరచుటవుంచిది.

—

మంషాబాద్ బాలికల ఉన్నతపాఠశాల

—

ధాతనామసంవత్సర మాఘ శ॥ ౯ శుక్రవారము ది ౧౯-౨-౩౬ రోజునపగలు ౧౦ గంటలకు పాఠశాలప్రారంభోత్సవము జరుపబడును

ధాతనామసంవత్సర వైశాఖశు॥ ౨ వ రోజులలో బాలభారతి ఆంధ్రభాషానిలయ వా ర్షికోత్సవములో బాలికలయున్నతపాఠశాల(బు [illegible] బాలికావిద్యావిషయములు [illegible] గ్రామములో బాలికలపాఠశాల అవసరమనియు, స్త్రీలలో విద్యావ్యాప్తియు చెప్పియుండిరి. కొందరు యువకులు, శ్రద్ధతీసుకొనుటచే గ్రామవాసులు ఈపాఠశాల ప్రారంభమునకై ధనసహాయము చేయగలమని వాగ్దానములు గావించియున్నారు యువకు [illegible] వాగ్దానములు చేసిన మహాశయుల నీక్రింద చేర్కొనుచున్నాను —

శ్రీయుతులు [illegible] ౨౫, నామసాయన్న ౯ ౨౫, అర్గం ఈశ్వరయ్య రు ౨౪, కొత్త ఈశ్వరయ్య [illegible] మల్లయ్య రు౨౪, రాంచంద్రరావు రు౨౪, గోలిశంకరయ్య రు౧౨, దోపాడి ఈరప్ప రు౧౨, హనుమంతరావు ౯ ౧౧, కిషన్ ప్రసాదు రు ౧౨, గోనూరి వసప్ప రు౧౦, పోంసాలివీరన్న రు౯, కణుకొలమల్లయ్య రు౬ చింతల వెంకయ్య రు౬ మొత్తం రు౨౦౦

తర్లపల్లి వెంకయ్యగారు పైపాఠశాలకు భవనని ర్మాణము చేయగలనని వాగ్దానము చేసియున్నారు ధనసహాయము చేసెదమని వాగ్దానములు చేసిన మహాశయులకును,భవన నిర్మాణము చేయగలనని వాగ్దానముచేసిన శ్రీయుత శ్రీ గుప్పలి శంకరయ్యగారికిని కృతజ్ఞతతో వందనము లర్పించుచున్నాను

ఇట్లు

బాలికల పాఠశాల కార్యదర్శి

సు॥ మల్లారెడ్డి.

—

మ. ఘ. వ నైజాం స్టేటు రైల్వే

నోటీసు

హైద్రాబాదు యం. జ. నుండి నిజామాబాదుకు పోవు ప్యాసింజరుబండి

ఇప్పటినుండి, రిజర్వ్డ్. 1, 2 తరగతుల ప్రయాణికులకు హైద్రాబాదు యం. జ నుండి నిజామాబాదుకుపోవు ప్యాస్టు పాసింజరుబండ్లు నెం. 29 అప్ మరియు 30 డౌన్ లలో స్థలముండును. కావలసినవారు 24 గంటలు ముందుగా స్టేషన్ సూపరింటెండెంటు సికింద్రాబాదుకుగాని, స్టేషన్మాస్టరు హైద్రాబాదు యం. జ్కి గాని తెలియజేయవలయును.

సికింద్రాబాదు
10-2-1937

డైరెక్టర్
ఎ. డబ్ల్యు వాట్సు
ఆఫీషి. చీఫ్ట్రాఫిక్ సూపరింటెండెంటు

పతనమందిర స్థాపనాలోచనలు

[సొంత విలేఖరి]

భువనగిరి, ౧౩-౨-౧౯౩౭ ఉ.,

౧౦-౨-౩౭ ఉ., గురువారము ఉదయము నగరటఖకు భువనగిరి వైశ్యవీధిలో పతనాలయ మునందు సద్భజరిగెను. లోగా గోలకొండపత్రికలో ప్రచురింపబడినట్లు ధర్మశాల యజమానియగు బచ్చుపోమయ్యగారినివిచారించగా "భూమిని ఉచితముగా ఇవ్వను, ఖరీదునకే ఇవ్వగలవాన్నారు. తర్వాత ఖరీదుకొరకు చందా చేయ వలెననిఆలోచించిరి, ఉత్సాహవంతులగుశ్రీయుత కొచంకివ్యయ్యగారు. తమ బట్టలదుకాణము కిరాణాలపై ధర్మఖండమునుంచే ఇటిఖుచ్ఛిమఖ్ఖాపై తము సాధ్యమగుకంతవరకు ప్రయత్నించి యిప్పించగలవన్నారట. పిరిదయాను పురజనులందరు సంతోషపడుచు కొచంకివ్యయ్యగారి జై కార్యమునకు ప్రోత్సహించుచుండిరి. ఈభువనగిరియందు శ్రీదేముగారునందు కన్యకాపరమేశ్వరీ భజన సమాజము, పతనాలయము ఏర్పడునగలరని ఇదివరకే భజన చేయనివారందరు ఉత్సాహవంతులై మిక్కిలి భక్తిశ్రద్ధలతో భజనలు జరుపుచున్నారు.

గంజూలోని శాఖ

విజ్ఞానాంధ్రభాషా నిలయశాఖ గంజూలో ఏర్పరుపవలెనని పగలు ౨ గంటలకు శ్రీయుత వెంకట్రావు, జే. నర్సయ్య, గంగరాజు నారాయణ, దుగ్యాలచంద్రయ్య మొదలగువారు కలిసి గంజూల రామదయాలు సేటుగారికడకుపోగా సేటుగారులేకపోయిరట కొంతసేపుచూసి సేటుగారికిమావిజ్ఞానాంధ్రభాషానిలయము పైనిందు దయ ఎన్నడుకలుగునోయని తిరిగివచ్చిరి కొన్ని రామదయాలు సేటుగారు భవనముపై దేశశాఖ ఏర్పరచుటకు పీఠందును.

శ్రీ పురందరదాసుగారి పుణ్యదినము

ఇదేరోజు సాయంత్రము ౬ గంటలకు విజ్ఞానాంధ్రభాషానిలయములో శ్రీయుత కిషన్ రావుపంతులుగారు పురందరదాసుగారు పరమ పదవికేగినదినోత్సవము జయప్రదముగా జరిపిరి. చాలమందివచ్చిరి-అందరు సంతోషముతో భజనలు చేసిరి-శ్రీయుత కిషన్ రావు పంతులుగారు హిందీభాషలో పురందరదాసు గారి జీవిత చరిత్రము చెప్పిరి-శ్రీయుత వెంకటరావుగారు భజనవిషయమై బోధించిరి-శ్రీయుత లక్ష్మీనర్సింహా రావు వకీలు [కార్యదర్శి] గారు భక్తినిగురించి కొన్నిశ్లోకములుచదివి విపులార్థము బోధించిరి గంగరాజు నారాయణగారు ధ్యానము గురించి బోధించిరి- శ్రీయుత డి- అంజయ్యగారు కొన్నికథలచే భక్తినితెలియజేసిరి-డి-సోమయ్యగారు శ్రీకృష్ణునిపై చెప్పిరి-తర్వాత హారతిచ్చి ఫలహారములుస్వీకరించి ఎవరిండ్లకువారు పోయిరి-రాబోవు శుక్రవారము శ్రీ మధ్వాచార్యుల దీర్ఘయాత్రదినోత్సవము జరుపబడును

క్రొత్త సమాజ స్థాపన

[విలేఖరి]

ఆసూరు [జానీపు] ౧౨-౨-౩౭

ఈగ్రామము భువనగిరి తాలూకాలోనిది-ఇక్కడి జనులకు ఒకసమాజముఏర్పరచి ప్రతిరోజు భజన చేయవలయునని కోరికపుట్టినది-అందుపై కొందరుకష్టపడి శ్రీయుత బండా రావుగారు, బి-నారాయణరెడ్డిగారు, కొందరిచెన్నయ్యగారు ముగ్గురుకూడి ఒకసభచేసి నంబాలు తీర్మానము చేసి సుమారు పగలుభజనము సమాజమువలె చేయించిరి-ఇప్పుడు ప్రతిదినము భజనకు సుమారు ఇరువదిమంది వచ్చి భజనచేయుచున్నారు-కొన్ని కొన్ని మందిరములుకూడ కట్టుచున్నారు-ఇక్కడి బాటలు చాలాఅపరిశుద్ధముగానున్నవి- ఇందుపైజబ్బునుంచి బజారులుకూడ వంటిచేయవలెనని అనుకొనుచున్నారు-ఒకయువకుడు గ్రంథాలయముకూడ ఏర్పరచి జనులకు జ్ఞానముచేయుచున్నారు-ఇక్కడికి ఒకపత్రిక అందించవలెనని కోరుచున్నారు. ఆర్యగజటు తెప్పించుచున్నారు గ్రంథాలయముకూడ తెప్పించదలచియున్నారు-

కాలమానములు

ఈగ్రామమున వాగిచేరులు వేయుచున్నారు-తాటిచెట్లుబాగుగనే ఉన్నవి-కాని బావులలో నీళ్లులేవు- తోడుచున్నారు-కొంత తాటినీళ్లులేక ఎండిపోగలవు-పశువులకు మేత దొరుకుచున్నది-

పాల్వంచ సంస్థానపు ఉద్యోగ నియామకములు

[స్వంత విలేఖరి]

బూర్గంపాడు ౯-౨-౩౭.


వరంగల్లు సుబేదారుగారు ఆయుధాగారంలో కొందరు యిక్కడనుండి పాల్వంచ సంస్థాన తహసీల్దారుకచ్చేరిలను, భద్రాచల దేవస్థానమును తనిఖీచూచుకొని వెళ్లిరి ఇక్కడి సర్కారు దవాఖానాకూడ తనిఖీచేసి పద్ధతిప్రకారము వ్రాసిరి.

ఇక్కడి కరోడ్గిరి అమీను గారు నాను మాగాహాగరుకు మార్చబడి ఖమ్మంనుండి వచ్చిన అమీనుగారికి పనిఅప్పగించి వెళ్ళుచుండిరి మునసిఫ్ కోర్టువారు స్థానిక పబ్లికు చక్కబడిలో సభచేసిరి పంపుల ప్రముఖులు అధికారులు కలిసికొని హారతులతో ఆయనకు స్వాగతము చేసిరి సాయంకాలము... ప్రొద్దుపోయెను.

... ...పాఠశాల ... ... అక్కడ ... నూతన పద్ధతులతో ... ... వ్రాయుచున్నాము.

గ్రంథాలయసర్వస్వము

ఆంధ్రపత్రిక మాసపత్రిక మారుగా ఈమాసపత్రిక సక్రమముగా వెలువడుచున్నది విషయములు కేవలము గ్రంథాలయ సంబంధములేగాక విజ్ఞానదాయకములు చాలకలవు. మన రాష్ట్రములో చాలా గ్రంథాలయములు కలవు. అట్టి గ్రంథాలయములన్నియు తప్పకుండ ఈమాసపత్రికను తెప్పించుకొనవలయును మరియు ఈ గ్రంథాలయముల వారు సమగ్రముగా యీమ లభ్యమైనంతవరకు ఈసరస్వతీసేవ చేయవలెను. ఈరాష్ట్రములోని గ్రంథాలయముల వృత్తాంతములపై పత్రికలో చాల అగుపడుచున్నవి. ఈమాసపత్రిక సం॥ చందా రూపాయిలు [కల్దారు] మాత్రమే ఈరాష్ట్రములో పైపత్రికవారు కోరిన సౌకర్యార్థముక ఏజెంటును ఏర్పాటుచేసికొనిన జిల్లావారికి చాల అనుకూలపడునని తెలుపుచున్నాము. పత్రిక బెజవాడనుండి వెలువడుచున్నది.



గోలకొండపత్రిక

ధాతు నామ సం॥ మాఘ శు॥ ౮

గురువారము

ప్రభువరేణ్యుని రజతోత్సవము

గత శనివారము నుండి హైదరాబాదు నగరమందే గాక, నిజాంరాష్ట్రమందంతటను మ. ఘ. వ. హైదరాబాదు, బేరారుల నిజాం అగు నవాబ్ సర్ మీర్ ఉస్మానలీ ఖాన్ బహద్దర్ గారి రజతోత్సవ వైభవములు అగ్రగణ్యావార్తలైనవి. ఎచట జూచినను తమప్రభువునెడ అకళంకభక్తియుతులగు ప్రజలందరును అపరిమిత సంతోషముతో పండుగ ననుభవించుచున్నారు. చూడవచ్చిన అసంఖ్యాకులగు దూరగ్రామీణులచే ప్రధాననగరమొక క్రొత్తకళతో కలకిలలాడుచున్నది. రజతోత్సవ సందర్భమున వృథాడంబరములకై విశేష వ్యయము చేయవలదని ప్రభువుగారు అభిలషించియుండ, బాహ్యాడంబరములతో నిమిత్తములేని ఈ ప్రజల విశ్వాసోత్సాహమునకు హేతువు అంతరముగ గాఢమైనదేదో అయియుండవలెను. అదియే వారలరాజభక్తి భారతదేశమున దీనికింకను కఱవు రాలేదు. అందు నిజాంరాష్ట్రమున నిది సంపూర్ణకళావిరాజమానముగ నున్నది.

ప్రజల అకళంక రాజభక్తియు ప్రభువుయొక్క ప్రజాభరణ, రక్షణాతత్పరతయు పరస్పరసహకములై నిజాంరాష్ట్రము ఆధునిక ప్రపంచపరిస్థితుల కనుగుణములైన సంస్కారములతో అంతముగ మార్పుచేయుచున్నను, ఆ మార్పులమధ్యన ప్రాచీనతను ప్రకాశించుచున్నవి. దీనికి స్మారకముగ ఈ రజతమహోత్సవము జరుపబడుచున్నది. మ. ఘ. వ. నవాబ్ సర్ మీర్ ఉస్మానలీఖాన్ బహద్దర్ గారి ఇరువదియైదేండ్ల పరిపాలన కాలములో అనుభవించినంత "అభివృద్ధిని" (progress) మనరాష్ట్రము నిజముగ పూర్వమెన్నడును చూచియుండలేదు. నవ్యపాశ్చాత్యతకు నిరంకుశపరిపాలనమునకు ప్రఖ్యాతివహించిన భారతదేశసంస్థానాధీశులు ఏమాత్రమును అంగీకరింతురని తలచవీలులేదో అట్టి రాజకీయమగు సిద్ధాంతమును అవలంబించిరి. "ఇతర దేశముల అనుభవమువలన కౌన్సిలుచే నడుపబడు ప్రభుత్వము ఒక్క యధికారియొక్కచే నడుపబడు పరిపాలనముకంటె అనేక కారణములచే నెక్కువవాంఛనీయ"మని ఎంచి, బాబె హుకూమతి సంస్థనేర్పరచి, "కాలముయొక్క మార్పును, వర్తమానకాలముయొక్క కఠిన సమస్యలును, పూర్వదేశీయుల నావరించిన యాధునిక రాజకీయ భావములును, రాష్ట్రముయొక్క అంతరంగిక బాహ్యసమస్యలనుగురించిన నాజూకు ప్రశ్నలను" "మరింత భారముగా నర్పించ" తమ పరిపాలనాధికారమును ఆ కౌన్సిలుకు పంచిపెట్టుటయే గాక, "శాసనసభను విస్తరింపజేసి దానిని ప్రభుత్వ యంత్రముయొక్క ముఖ్యభాగముగాను, ఎక్కువ యుపయోగకరముగాను చేయుటకై" ఆజ్ఞల నొసగియుండ, తక్కిన మార్పులను గుఱించి చెప్పవలెనా! ౧౩౨౦ ఫ.లో ౩౦ లక్షలుగ మాత్రమే నుండిన విద్యాశాఖావ్యయము ౧౩౪౫ ఫ.లో ఒకకోటి ౭ లక్షలకును, ౨౫ ఏండ్ల క్రింద ౬౭,౪౪౮ గనుండిన విద్యార్థులసంఖ్య ౪,౧౫,౦౦౦ కును పెరుగుటయు, కంకర రోడ్లు, జలాశయములు మున్నగు ప్రజావసర నిర్మాణములకై చేయబడువ్యయము ౧౩౨౦ ఫ లో రూ ౫౦లక్షల కంటె తక్కువనుండి ౧౩౪౫ ఫ. లో ఒక కోటి ౭౫ లక్షల రూపాయలవరకు హెచ్చి నిజాంసాగరు, పాలేరు, వైరాలవంటి ౧౭ గొప్ప జలాశయముల నిర్మాణమును మంచినోళ్ల నిర్మాణమును జరుగుటయు, పూర్వములేని మంచినీటి వసతులు నవ్యమైనవి అనేకములు ఏర్పడుటయు, పూర్వము అసలే లేని విద్యుచ్ఛక్తి ప్రయోగము ప్రారంభమై అతివేగముగ వృద్ధిచెందుటయు, పూర్వములేని ఆకాశయాన సౌకర్యము, రేడియో అను క్రొత్త మానవసౌఖ్యసాధనములు ఈ రాష్ట్రమున ప్రవేశము పొంది విస్తరించుచుండుటయు, ౧౩౨౦ ఫ లో రూ ౧౫ లక్షలుగనుండిన వైద్య పారిశుద్ధ్యశాఖలయొక్క సంవత్సర వ్యయము ౧౩౪౫ ఫ.లో రూ ౪౫ లక్షలకు పెరిగి ప్రాణసుద్ధ్యరక్షణకు కట్టుదిట్టములును, రోగుల చికిత్సల కట్టుదిట్టములను ఎన్నియో రెట్లు అభివృద్ధియగుటయు, వ్యవసాయశాఖ యను ఒకశాఖ ఏర్పడి, వ్యవసాయకుల ఆదాయమును వృద్ధిచేయుటకై జాగ్రత్తచే చేయబడు కృషి అతివేగముగ విస్తరించుటయు, ఇట్లు వాణిజ్యపరిశ్రమలశాఖయు నేర్పడి దాని ప్రాముఖ్యము దినదినాభివృద్ధి గాంచుచుండుటయు, స్థానిక స్వపరిపాలనము హైదరాబాదు పురపాలక సంఘసంస్కరణముచేతను, జిల్లాల ప్రధానపట్టణముల పురపాలక సంఘములలో ప్రజాప్రతినిధుల సంఖ్యాభివృద్ధిచేతను అపూర్వవికాసము నొందుటయు, యంత్రాగారములలో పనివారల క్షేమ సౌఖ్యరక్షణకై ప్రత్యేక శాసనములు కట్టుదిట్టములు చేయబడుటయు, జాతిమతభేదములేక విస్మృత చారిత్ర ప్రకాశకములగు, నిర్మాణశిథిలముల సంరక్షణయందు శ్రద్ధవహింపబడుటయు, రైళ్లు, బస్సులు అతివేగముగ హెచ్చుచుండుటయు — ఈమహాభివృద్ధి, నేటినిజాం ప్రభువుగారి ౨౫ ఏండ్ల పరిపాలనను పూర్వపు నిజాముల పరిపాలనతో పోల్చినప్పుడు, ఇంద్రజాలికాద్భుతము వలె కనిపించును. ఈ అద్భుతమగు అభివృద్ధియంతయు పరిపాలనాచక్రమందు కౌన్సిలుపద్ధతి స్థాపనరూపమున ప్రభువుగారు చేసిన సంస్కరణవల్లనే సాధ్యమైనది కావున మ. ఘ. వ. నేటి నిజాం ప్రభువుగారు ఈ అభివృద్ధి కంతటికినిమూలమై ప్రతిఅభివృద్ధివిషయమునను మంత్రులు చేయుపనులను అధ్యక్షునివలె నడిపించినారు. ఇట్టిపరిపాలనముయొక్క రజతోత్సవము ఏల ప్రజలను త్సాహపూరితుల గావించకుండును!

మన ప్రభువుగారు అనేక ఫర్మానులలోను, వచనములలోను వెల్లడించిన ఆశయములు మహోన్నతమైనవి. ప్రభుత్వోద్యోగముల విషయమున మొదట రాష్ట్రీయులనే గ్రహించవలెనను ఫర్మాను ముల్కీ ఉద్యమమును లేవదీసి రాష్ట్రీయుల హక్కులకు అనన్యమైన సమయమున సంరక్షణ మొసగినది. రాజైనవానికి మతమనునది లేదనియు, అన్నిమతములును సమానమనియు వెల్లడిజేయు ఫర్మాను ఎన్నటికైనను మఱపునకు రాగలదా? ఇంతే గాక ఈప్రభువుగారి నిరాడంబర జీవనమును, సత్యప్రియత్వమును ఎవరినివారియందు అనురక్తులనుగ జేయకుండును? భారత దేశ సంస్థానము లన్నిటిలో అగ్రగణ్యమైన సంస్థానమునకు అధిపతియైనను, ఆశీనపు జేబుదేనిపించుకొన్నను, నాడు సాదాదుస్తుల నేధరించుదురు. ఈ రజతోత్సవ ప్రారంభదినమగు శనివారమునాడు సాయంకాలము ప్రజలపక్షమున మహారాజా సర్ కిషన్ ప్రసాద్ బహదర్ గారిచే సమర్పించబడిన అభినందనపత్రమున కిచ్చిన ప్రత్యుత్తరములో ఇంతవరకు సాధించబడిన అభివృద్ధిని మెచ్చుకొని ఇంకను జరుగవలసినదానిని సూచించుటకు వెనుదీయలేదు. ప్రాథమికవిద్య రాష్ట్రీన ఒదందరకిని లభింపనట్లు చేయవలయుననియు లోకల్ ఫండుల కీయధికార మీయవలెననియు, ఉస్మానియా విద్యాపీఠము స్వతంత్రపరిశోధనల (original research) యందు పేరుపొందవలెననియు, శిశుచికిత్సాలయమునొకదానిని పిచ్చివారలకొఱకు నవీనపద్ధతి ఆసుపత్రిని శ్వాసకోశరోగ చికిత్సకొఱకు ప్రత్యేకమైన ఆసుపత్రిని ఏర్పరచవలెననియు, న్యాయాధిపతులు వ్యవహారపరిష్కారములను ఇప్పటికంటె త్వరత్వరగ ముగించగలుగవలెననియు, ఈ రాష్ట్రములో సాధ్యమైనన్ని పరిశ్రమలను స్థాపించు విషయమున పరిశ్రమ శాఖ ఎక్కువ శ్రద్ధవహించవలెననియు, సహకారశాఖవారు గ్రామపరిశ్రమలను, వ్యవసాయపద్ధతుల సంస్కరణములను ప్రోత్సహించవలెననియు సూచించిరి.

ఇట్లు తమ పరిపాలనలో గొప్పరాజనుపించుకొనుట ప్రధానముగ నెంచక ప్రజలయోగక్షేమాభివృద్ధినే ప్రధానలక్ష్యముగ నుంచుకొను ప్రభువునందు ప్రజలు గాఢభక్తి గలిగియుండుట ఆశ్చర్యముగాదు. ప్రాచీనకాలమందు ప్రభువునకును ప్రజలకును సంబంధము "ఇచ్చిపుచ్చుకొను" లెక్కలో వర్ణించబడెడిది. ప్రాచీన హిందూ ధర్మశాస్త్రములందు రాజు భగవదంశమనిచెప్పి, దానిప్రక్కనే ప్రజల కన్యాయముచేయురాజును ప్రజలు ప్రేమించరని చెప్పియుండిరి. మ.ఘ.వ. ఇప్పటి నిజాంప్రభువుగారు ఈ మెట్టునుగూడ దిగి "వారల (ప్రజల) సేవకుడనై యుండుటకు నేనెంతో గర్వించుచున్నాను. అదినాకొక గొప్ప గౌరవము" అని పై చెప్పిన ప్రత్యుత్తర ప్రారంభమందే సెలవిచ్చినారు. ప్రజలు ప్రభువునుండి అపేక్షించుదానికంటె ఎన్నియోరెట్లు ఎక్కువ ఈవిధముగ అనుగ్రహించిన నేటి నిజాంప్రభువుగారి ఆశయములు సిద్ధించునట్లు వారియొక్కయు, వారి కుటుంబముయొక్కయు వంశముయొక్కయు స్వస్తి రాయుష్యుల వృద్ధిజేయుగాకయని ఈరజతోత్సవసమయమున భక్తివిశ్వాసములతో రాష్ట్రమందంతటను ప్రజలతోపాటు మేముసు భగవంతుని ప్రార్థించుచున్నాము.

[౧౫వ పేజి తరువాయి]

మదరాసు రాష్ట్రము

మదరాసు లెజిస్లేటివు కౌన్సిలు ఎన్నికలు ఫిబ్రవరి ౧౫వ తేది ప్రారంభమైనవి. పోలింగు అఫీసు చాల గుప్తముగ నుంచబడుటవల్ల ఫలితములూహించుటకు వీలగుటలేదు కాని భీమవరం, బాపట్ల, నరసాపురం, చీరాల, గుంటూరులనుండి "ఆంధ్రపత్రిక"కు చేరినవార్తలు కాంగ్రెసువారలు తమకే విజయముగల్గునట్లు లెక్కించుకొనుచున్నటుల తెలియుచున్నది.

బొంబాయి రాష్ట్రము

బొంబాయిరాష్ట్రములో శాసనసభకు ముసల్మాను నియోజకవర్గములనుండి ఎన్నికలు ౧౫ ఫిబ్రవరినాడు ప్రారంభమయ్యెను. కాంగ్రెసు అభ్యర్థియగు బ్రెలీత్వ గారికి తీవ్రమైనపోటీగలదు.

సింధురాష్ట్రము

ఇక్కడ ఫిబ్రవరి ౧౫న తేదిరాత్రివరకు తెలిసినదేమన, కాంగ్రెసుకు, యునైటెడుపార్టీకి, హిందూసభకు, ఇండిపెండెంట్లు ఉ—స్థానాలను సంపాదించిరి

మధ్యరాష్ట్రములో

మధ్యరాష్ట్రము లెజిస్లేటివు అసెంబ్లీఎన్నికలు ఫిబ్రవరి ౧౭వ తేది ప్రారంభమయ్యెను.

పార్టీసంఘర్షణాలు

ఈఎన్నికలలో పార్టీపోటీలుహెచ్చి ఒకరినొకరు కొట్టుకొను స్థితికూడ వచ్చినారు. అనేకచోట్లనుండి విశేషముగ కాంగ్రెసు ప్రచారకులకు దెబ్బలుతగిలినట్లు వార్తలు వచ్చినవి. బొంబాయి రాష్ట్రములోను, మదరాసు రాష్ట్రములోను పోలీసుల సంరక్షణ నేర్పాటు చేసినారు.

ఎన్నికలుముగిసిన రాష్ట్రముల కాంగ్రెసు సంఘములు మంత్రిపదవీస్వీకరణ విషయమై జిల్లాసంఘముల అభిప్రాయములను కనుగొనుచున్నవి. సంయుక్తరాష్ట్రములలోను, పంజాబులోను, బీహారులోను ఇట్టివిచారణలు జరుపబడుచున్నవి. మధ్యరాష్ట్ర కాంగ్రెసు సంఘములు కాంగ్రెసుకమిటీవారలును, గెలిచిన కాంగ్రెసు అభ్యర్థులును కూడియున్న సమావేశములో తుదినిర్ణయము తీర్మానించబడదురు.

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda PowerPress Hyderabad. Editor K. Balakrishna Reddy.

బ్రిటిషిండియా రాష్ట్రముల శాసనసభలకు ఎన్నికలు

సంయుక్త రాష్ట్రము

బ్రిటిషిండియా వార్తలయందు, ఇంకను రాష్ట్రీయ శాసనసభల ఎన్నికల వార్తలు ప్రధాన స్థానమాక్రమించుచున్నవి. ఈసారి ఎన్నికలలో కాంగ్రెసుకు ఎట్లైనను ఓడించవలెనని జమీందారులు మున్నగువారల పక్షములు కక్షగట్టుటచే ఉభయపక్షములు తీవ్రప్రచారము చేసినందున ఫలితముగా ఓటర్లు వాక్కుకలవారలు చాలఉత్సాహముతో వానలు పడియున్నను వచ్చి ఓట్లిచ్చిరి.

ఫిబ్రవరి ౧౫ వరకు తెలిసిన ఫలితములను చూడగా సంయుక్త రాష్ట్రమందు అసెంబ్లీలో తక్కిన అన్ని పక్షములు కలిసినను కాంగ్రెసు కంటె చాల బలహీనముగ కనబడుచున్నారు.

ఫిబ్రవరి ౧౫ తేదివాటి మధ్యాహ్నము వరకు తెలిసిన ఫలితములు ౧౫౯. అందు కాంగ్రెసు వారికి ౯౪, నేషనల్ ఎగ్రికల్చరల్ పార్టీ ౨౫, ముస్లింలీగువారికి ౨౦, ఇండిపెండెంటు హిందూపక్షమువారికి ౫, ఇండిపెండెంటు ముస్లిం ౨౧, యూరోపి యనులకు ౨, ... ప్రతినిధులకు ౨ — స్థానములు చేకూరినవి. కాంగ్రెసుకుగాక తక్కిన అన్ని పక్షములకును కలిసి ౭౦ స్థానములే. ఇది నిజముగా కాంగ్రెసుకు అఖండవిజయము కాదా!

గెలిచిన కాంగ్రెసుపక్షీయులకు ఓడినవారలకంటె ఎన్నియోట్లు ఎక్కువవచ్చియుండెను. ఈసంయుక్తరాష్ట్రపు ఎన్నికల ఫలితములందు విశేషకాలముగా పూర్వ శాసనసభలకాలములో మంత్రులుగ నుండినవారలును, ప్రభుత్వము వారు తప్పక గెలుపగలరని నమ్మకముతోనుండిన జమీందారులును ఈఎన్నికలందుఓడి తమస్థానములను కాంగ్రెసువారలకు వదలవలసినవారైరి. మూడుమాసులు కాంగ్రెసు అధ్యక్షతవహించిన జవహర్లాలు గారి రాష్ట్రమున ఇట్టి ఫలితము, కాంగ్రెసును గెలిపించి తీరవలెనని ఎన్నికలందు జవహర్లాలుగారు పట్టినపట్టుకు చాల అనుగుణముగనున్నది.

సరిహద్దు రాష్ట్రము

ఈరాష్ట్రములో ఫిబ్రవరి ౧౫ తేదివాటికి తెలిసినఫలితములనుబట్టి అసెంబ్లీలో కాంగ్రెసుకు ౧౭ స్థానములును, హిందూ శిక్కు పక్షీయులకు ౭ స్థానములును, ముసల్మానులకు ౨ స్థానములును, సమకూరినవి. మరి ౭ స్థానముల ఫలితములు తేలవలెను. కాంగ్రెసు అభ్యర్థులలో ఖాన్ అబ్దుల్‌గఫర్‌ఖాన్‌గారి కుమారుడగు డాక్టర్ ఖాన్‌సాహెబు గారు గలరు. మొత్తముమీద కాంగ్రెసుకు మిక్కిలి హెచ్చుస్థానములు రాలేదు. కాబట్టి కాంగ్రెసువారు మంత్రి పదవులను స్వీకరించుసమస్య ఉదయించదు. అబ్దుల్ ఖయ్యూముగారుమంత్రివర్గము నిర్మించునట్లు తెలియుచున్నది. వీరితో హిందూశిక్కు నేషనలిస్టు పక్షమును ముస్లింఇండిపెండెంటు పక్షమును రాక ఏర్పరచుకొనవచ్చును.

పంజాబు రాష్ట్రము

ఈరాష్ట్రమందు యూనియనిస్టు పక్షమువారు తక్కిన అన్నిపక్షములకంటెను చాల ఎక్కువ స్థానములు అసెంబ్లీలో లభించినవి. ఫిబ్రవరి ౧౪వ తేదివాటికి వారలకు ౭౫ స్థానములు నమ్మకముగవచ్చినవనియుండెను. మొత్తము అసెంబ్లీ స్థానములు ౧౭౫. ఈపార్టీకిఇంకను కొందరు ఇతరులుచేరుదురని ఆశించుచున్నారు. ఇట్లు ఈపక్షమునకు ౧౧౫ సభ్యులు కోకచ్చునని అశ. కాంగ్రెసు సభ్యులు ౧౭గురు మాత్రమే. సర్ సికందర్ హయాతుఖాను గారు యూనియనిస్టుపక్షనాయకుడుగ మంత్రివర్గము నేర్పరచవచ్చునని తెలియుచున్నది.

బెంగాలు రాష్ట్రము

బెంగాలు రాష్ట్రములోను కాంగ్రెసుకు ఇతరపక్షములన్నిటికంటె తులదన్ని గలశక్తి లేదు. బెంగాలులో జనసంఖ్యలో ముసల్మానులు ఎక్కువ. ... తక్కిన వారలు ... బెంగాలు అసెంబ్లీకి ఎన్నికైనవార లెవరను ఈసంఖ్యరీత్యా ప్రకటించుచున్నది. ఇప్పుడు ముసల్మానులందరును ...

మోతీమహాలు దురంతాభియోగము

హైదరాబాదు, ఫిబ్రవరి ౧౦—

ఫిబ్రవరి ౧వ తేది నేరస్థులపక్షమున, అభియోగమును హైకోర్టువకుమార్చి నిశ్చయించి అందుల కైవిరామము కోరియుండ వారమురోజులగడువు ఇవ్వబడినవిషయము ౩-౨-౩౭ వ తేదీ నాటిసంచికలో వివరించియుంటిమికదా!

వారుఫిబ్రవరి ౭వ తేది హైకోర్టులో విజ్ఞప్తి పెట్టుకొనిరి— కాని ప్రధాన న్యాయమూర్తి కిన్ని ఇతర అవసరమైనపనులచే విచారణకు వీలు గలుగలేదు— అందుచే నేరస్థులపక్షమున మరి మూడురోజులగడువు కోరబడెను— అందుచేవిచారణ అపివేయబడి, తిరిగిఈరోజు విచారణకు తీసికొనబడెను—కాని, అభియోగమును హైకోర్టునకుమార్చుటకు అక్కడవిజ్ఞప్తి పెట్టుకొనగా సెలవుపైకి తీసికొనిరనియు, విచారణజరుపుటకు అనుమతినొసగలేదనియు నేరస్థులు విజ్ఞప్తిపెట్టుకొనిరి— ఈవిజ్ఞప్తికి ఒలముగా పోలీసువారుకూడా నిజమనిరి— అందుచేతతిరిగి ఈ అభియోగము ౨౪ ఫిబ్రవరి తేదీకుటకును, ఈలోగా అభియోగమార్పు విషయమై అంత్యసమతి పొందవలసినదనియు న్యాయాధికారి గారులిఖించిరి—

భారత సేవాసదన స్థాపన

ముఖర్ నవాబు ప్రభువుగారినుంచి సహాయమునపొంది రజతోత్సవ చిహ్నముగ ౧౫-౨-౧౯౩౭ తేది భారత సేవాసదనమును స్థాపించుటయయినది.

కులమునకు, బంధువులకు వెరచి చేసినతప్పును సవరించుకొనుటకుగాను గర్భహత్యలు, శిశుహత్యలు, ఆత్మహత్యలు చేయదలచుకునే సోదరీమణులెవరయినను వుండేఎడల, వారివారి సమయానుసారముగా ఈభారతసేవాసదనమునకు రావచ్చును. వచ్చినవారి మానప్రాణములకు ఏమిభంగము లేకుండా రహస్యముగా కప్పివుంచి ప్రసవించినతర్వాత అశిశువును తీసుకొని వారికిసెలవు ఇవ్వబడును. ఇట్టి శిశుహింసాపాపమును శాంతిపరచుటకు, ఇట్టి స్త్రీసంతతిని తొలగజేయుటకు సేవస్వయముగా చేయగలదానను. ఇచ్చటమందులుగూడా ధర్మముగానేఇవ్వబడును

అనాథ బాలబాలికల వృద్ధులఎడల ఇచ్చట పోషింపబడును.

ఈభారత సేవాసదనమునకు యొక్క ఆయవ్యయములు ప్రతిసంవత్సరము జనవరి ౧వ తేదికి ప్రకటించబడును.

౧౯౭౦ మకొంముషీరాబాదు
హైదరాబాదు (దక్కన్)
సంస్థాపక
డాక్టరు డి. పి. దేవి, ఎల్. ఎమ్. ఏ.

మహాత్ముని చర్యకు కాంగ్రెసు సామ్యవాదుల పరితాపము

ఒకవారమురోజులక్రిందట మహాత్మునిపోలకుగారు కాంగ్రెసుకు కోవలసినది సంపూర్ణస్వాతంత్ర్యము అనుటలో అర్థమేమియని యడుగగా మహాత్ముడు పోలకుగారికి ప్రత్యుత్తరమిచ్చుచు సంపూర్ణస్వాతంత్ర్యమనగా బ్రిటిషుసామ్రాజ్యముతో ఎట్టిసంబంధముగాని లేకుండుటయైనను, తాము ఇష్టమువచ్చినపుడు భారతదేశము బ్రిటిషుసామ్రాజ్యమునుండి చీలిపోవుటకు స్వాతంత్ర్యము ఉండునటులు కెనడా, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియాలను నీ బ్రిటిషుసామ్రాజ్యాంతర్గత దేశములకున్న హోదాను భారతదేశమునకిచ్చిన అంగీకరించుదునని వ్రాసిన సమాచారము పత్రికలలో వెలువడియుండెను. బీహారు కాంగ్రెసు సామ్యవాదిసంఘమువారు హాజీపూరులో ౧౨ ఫిబ్రవరినాడు సమావేశమై గాంధిగారి ఇట్టివ్యాఖ్యానముచే స్వాతంత్ర్యసమరోద్రేకము తగ్గునని భావించుచు, మహాత్మునిచర్య తమకు మిక్కిలి పరితాపము కలిగించినదనుతీర్మానమును చేసినారు.

ఒక్కొక్కట్టుగ వ్యవహరించుటకు తీర్మానించుకొనినారు. ఈసంయుక్తపక్షమునకు ప్రజాపార్టీ నాయకుడగు ఫజులుహక్ గారు అధ్యక్షులుగ నుందురు. [౧౬వ పేజి చూడుడు]

నగరరక్షక శాఖవారి ప్రకటన

హైద్రాబాదు, ఫిబ్రవరి:—

టెక్సి టూరింగుకారులవిషయమై యజమానులకుగల భేదాభిప్రాయముల తొలగించుటకు నగరరక్షకశాఖ కేంద్రస్థానమునుండి ఇట్లుప్రకటించుచున్నారు —

"టూరింగుటాక్సి మోటారులు హైద్రాబాదునగర అవరణయందుమాత్రమే తిరుగవలెనని మోటారుచట్టమున్నట్లు యజమానులు అభిప్రాయపడుచున్నారు. కాని, అది గ్రహించుటలో పొరపాటు జరుపుచున్నారు. టూరింగు టాక్సీలు నగరమందేగాక ఇతరజిల్లాలు మొదలగుస్థలములకు పరిమితము అజ్ఞాపత్రము లేకుండగనే నడిపించుకొనవచ్చునని చట్టాభిప్రాయము—ప్రత్యేకానుమతి బస్సులకుమాత్రమే అవసరము. రిజిస్ట్రీచేయబడిన బస్సులకు ఇదివరకువలెనే ప్రత్యేకానుమతి పొందవలసియుండును. ప్రస్తుతము మోటారుగ్యారేజి, భీమా, టెక్సిమిటర్ మొదలగు నిబంధన అనుచరణపు లేదు.

హైద్రాబాదులో ప్లేగుగల వీధులు

ఈదిగువగల వీధులు ప్లేగుగలవిగా భావించబడినవి —

౧ షైరూన్‌లాల్ దర్వాజ, ౨ కందికల్, ౩ గాలీగూడ, ౪ బారు ..., ౫ లోయర్ ధూల్‌పేట, ౬ సుల్తాన్‌షాహి వద్ద భోయిగూడెం, ౭ బైరోన్ గౌలీపురం, ౮ లంగర్‌హౌసు, ౯ బేగంబజారువద్ద జోషివాడి ౧౦ షాలిబండ, ౧౧ చారామహజన్ని, ౧౨ ఉస్మాన్‌పూర, ౧౩ షకరుగంజ్, ౧౪ షైదరివాడి, ౧౫ అందరోన్ గౌలీపూర, ౧౬ అందరోన్ మూసబావులీ, ౧౭ సబ్జిమండి, ౧౮ అందరోన్ యాకుతుపూర, ౧౯ రాజబాగ్ ఖాన్‌పేట, ౨౦ మక్కామస్జిదువద్ద లాడ్‌బజారు, ౨౧ హరిబావులీ, ౨౨ సుల్తాన్ బజారులో ౫ క్రొత్తబజారు ౨౩ మంగల్‌హాట్, ౨౪ ఇమామిబాడా బారు ౨౫ సీతారాముపేట, ౨౬ అందరోన్ ఫతేదర్వాజ, ౨౭ మొగల్‌పూర్, ౨౮ కాగితీగూడ, ౨౯ మహబూబుకీమెహంది, ౩౦ షాహగంజ్, ౩౧ ౫౦ కరుబాగు, ౩౨ దీన్‌బాగ్, ౩౩ బైరోన్ దూమబావులీ, ౩౪ దేవుడీ మామాజుమాలా, ౩౫ ముస్తఫాపూర, ౩౬ బైరోన్ దబీరపూర, ౩౭ చాచకనివాడి, ౩౮ సుల్తాన్ షాహి, ౩౯ జంగమేటు, ౪౦ బైరోన్ యాకుతుపూర, ౪౧ కామాటిపుర, ౪౨ అందరోన్ దబీరపూర ౪౩ బైరోన్ దబీరపూర ౪౪ మల్లేపల్లి ౪౫ కోల్సావాడి ౪౬ జలాల్‌కోచా ౪౭ ఆసిఫ్‌నగర్, ౪౮ గులాబ్‌సింగుబావులీ ౪౯ బాగ్ బుదగరయు, ౫౦ మలక్‌పేట్, ౫౧ లింగంపల్లి, ౫౨ మైలర్ దేవుపల్లి

ప్లేగు

ఆయాతేదుల ఆఖరువారకు ప్లేగు తగిలినవారలయొక్కయు, మరణించినవారలయొక్కయు సంఖ్యలిట్లున్నవి ౯-౨-౩౭న ప్లేగు తగిలినవారు ౭ రు, చచ్చినవారు ౩ రు. ౧౦-౨-౩౭న తగిలినవారు ౫ రు, మరణము, ౩ రు ౧౧-౨-౩౭న, తగిలినవారు ౪ రు, మరణించినవారు ౩ రు, ౧౨-౨-౩౭న తగిలినవారు ౫ రు, మరణించినవారు ౩ గు, ౧౩-౨-౩౭న తగిలినవారు ౫ రు, మరణించినవారు రు, ౧౪-౨-౩౭న తగిలినవారు ౫ రు, మరణించినవారు ౬ రు ౧౫-౨-౩౭న తగిలినవారు ౪ రు, మరణించినవారు ౨ రు మొత్తముతగిలిన వారు ౩౭ రు మరణించినవారు ౧౯ గు.

మ. ఘ. వ. నిజాంగారి రజతోత్సవము

ప్రభుత్వ నిర్ణీతకార్యక్రమము జరిగినవిధము

హైదరాబాదు [దక్కన్]

[illegible]

మ. ఘ. వ. ప్రభువుగారి రజతోత్సవము ఈ రోజు మిలటరీ పెరేడుతో ప్రారంభమయ్యెను. [illegible]

నిజాం ప్రభువుగారు [illegible] పురానా హవేలీనుండి [illegible] దయచేసి [illegible]

[illegible]

[illegible] నవాబు సర్ ఆకీల్ జంగ్ బహద్దూరు, సర్ [illegible] సర్ నిజామత్ జంగ్ [illegible] సులేమాన్ [అలహాబాదు హైకోర్టు, ప్రధాన న్యాయమూర్తి] మరియు ఎందరో, న్యాయవాదులు [illegible] నిజాం రాష్ట్రీయ [illegible] కూర్చుండిరి. [illegible]

[illegible] నగరములోని ఉపన్యాసము [illegible]

[illegible]

[illegible] రోజు సాయంత్రము [illegible] హైదరాబాదు [illegible] గాను [illegible] (బిగ్రాడియర్) [illegible] ప్రభువుగారికి అభినందనపత్రము సమర్పించిరి [illegible]

హైదరాబాదీ కోతవాలు [illegible] ప్రభువుగారికి విందొసగుట గావించెను.


[illegible]

[illegible] పుష్పోపహారములతో [illegible] హిల్ ఫోర్టు నుండి పురానా హవేలీకి [illegible] ప్రభువుగారు హిల్ ఫోర్టు నుండి పురానా హవేలీకి [illegible] ప్రత్యేకాహ్వానితులకు [illegible] చేయబడియుండెను.

విందు అనంతరము ఛౌమహల్లా ప్యాలెస్‌లో డాన్సు జరుగుట ఆరంభమయినది. డాన్సు జరుగుచుండగ సుమారు ౧౦-౩౦గంటలకు మందులు కాల్చుట ప్రారంభింపబడెను. మందులు చూచుటకు ప్రభువుగారు హవేలీనుండి బయటికి దయచేసి కొంతతడవు వీక్షించి తిరిగి బాల్ రూమున కేగిరి. డాన్సు సుమారు ౧౧-౩౦గంటల వరకు జరుగుచుండెను. డాన్సు అనంతరము శ్రీ ప్రభువుగారు తమభవనమునకు వెళ్లిరి. రాత్రి ౧-౩౦గంటలకు ఈరోజు కార్యక్రమము ముగిసెను.

౧౬ ఫిబ్రవరి

ఈరోజు సాయంత్రము ౫-౩౦ లకు హైకోర్టు, నాజుకోర్టు, న్యాయవాదులు, [illegible] పాలకసంఘము, పురపాలకసంఘము, జమీందారీసంఘము, పార్సీ, ఆంగ్లోఇండియనులు, [illegible] ప్రతినిధులు [illegible] శ్రీప్రభువుగారికి వినతిపత్రములు సమర్పించుకొనిరి. ప్రభువుగారు వెంటనే [illegible] ప్రత్యుత్తరమొసగిరి [illegible]



ముచుకుందనది తీరప్రాంతమునగల ఉస్మానియాహైస్కూలు

రాత్రిదర్బారు

[illegible] ౧౦ గంటలకు [illegible]

[illegible]

ఇదిరోజు రాత్రి ౧౦ ౧-౩౦లకు నగరదాతి [illegible] జనరల్ [illegible] వారి [illegible]

తర్వాత ౧౦-౩౦ లకు విందు జరిగెను. ఈ విందునందు మంత్రులందరును ఉద్యోగస్థులతో గోష్ఠులును, ప్రభుత్వోద్యోగులును, హైకోర్టు న్యాయమూర్తులును, వివిధప్రభుత్వ శాఖాధ్యక్షులును పాల్గొనిరి.

[illegible] ప్రత్యేకకృషి చేయవలసియున్నదనిరి.

నగరోద్యానములో దీపావళి

౧౭రవ ఫిబ్రవరి ౧౯౦౨ సాయంత్రమునుండు పబ్లిక్ గార్డనులందు విద్యుద్దీపములు [illegible] ప్రజలెల్లరును వనమునకు ప్రవేశించి [illegible] ప్రభుత్వప్రకటన ప్రకటించుచున్నారు.

గోలకొండ కవులసంచిక

చందాదారులకు	వెల రు.	౧-౦-౦
ఇతరులకు	,, ,,	౧-౮-౦